ANDHRA JYOTI, Vijayawada Regd. No. H 548

122259

Telephone : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పేపర్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 210 | విజయవాడ, ఫిబ్రవరి 1, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

వోట్లకోసం పాట్లు

లక్నో, జనవరి 31— ఎన్నికల సందర్భంగా ఇక్కడ నర్తకీమణులకు గిరాకీ పెరిగింది. యు. పి. లోని జమీందార్లు, తాలూక్‌దార్లు నాట్యకత్తెలను తమ ఎన్నికల ప్రచారానికి వుపయోగిస్తున్నారు. ఆడి, పాడి వోటర్లను అలరింపజేసి, తమను నియోగించినవారి తరఫున వోట్లను అర్థించడం వీరి పని.

"ప్రతిపక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్నది అరాచక శక్తులకే"

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచార పర్యటన ప్రారంభించిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉద్ఘాటన



నిర్దిష్ట కార్యక్రమంలేని చిల్లర పార్టీలు జాతి వ్యవహారాలను తీర్చిదిద్దలేవని వివరణ

కాంగ్రెసుకు తొలివిజయం సాధించిన తెలుగువారికి ధన్యవాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 31—

ప్రతిపక్షాలు, ఇతర చిల్లర పార్టీల వైఖరి నిర్మాణాత్మకమైనదిగా లేదని, అరాజకాన్ని సృష్టించే కార్యక్రమం వున్న పార్టీలకు తగిన గుణపాఠం నేర్పి ఆంధ్రలో కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చవలసినదిగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నే డిక్కడ విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేటి ఉదయం 9-50 గంటలకు భువనేశ్వర్‌నుంచి విమానంలో గన్నవరం వచ్చారు.

ముఖ్య మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ఆయనకు స్వాగతం యిచ్చారు.

విమానాశ్రయం వద్ద శ్రీ కామరాజ్‌కు స్వాగతంయివ్వడానికి వచ్చినవారిలో శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, వెలివెల సీతారామయ్య, చనుమోలు వెంకట్రావు, ఆదుసుమిల్లి సూర్యనారాయణ, మోదుంటి అంకినీడు, కె. కృష్ణారెడ్డి, పరిమట్ల అధ్యక్షులు శ్రీ కోటేశ్వరరావు, ఓడుపూరు సమితి అధ్యక్షులు శ్రీ కె. పావన వీరరాఘవరావు, విజయవాడ నగర కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ జి.ఎస్. రాజు, కార్యదర్శి శ్రీ వై. రాఘవరావు ప్రభృతులు కూడా వున్నారు

శ్రీ కామరాజ్ ఆంధ్రలో రెండు రోజుల ఎన్నికల పర్యటన నేడు ప్రారంభమైనది.

గన్నవరం విమానాశ్రయం నుంచి విజయవాడ దరిన 12 మైళ్ళ రోడ్డు పొడవున త్రివర్ణ పతాకాలతోను, స్వాగత అర్చీలతో కన్నుల పండువుగా అలంకరించారు.

రోడ్డుకిరువైపులా వేలాది ప్రజలు, గ్రామస్థులు ముకుళిత హస్తాలతో శ్రీ కామరాజ్‌కు స్వాగతం తెలిపారు.

విజయవాడ సభలో ప్రసంగం

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ విజయవాడ తూర్పు నియోజక వర్గంలో గాంధినగరం హైస్కూల్‌లో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రతి పక్షాలకు నిర్మాణాత్మక కార్యక్రమంలేదని, కాంగ్రెసును ఓడించాలనే నినాదాలుమినహా ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుచేసే శక్తి స్తోమతలు కూడా లేవని అన్నారు.

కాంగ్రెసు కడచిన 20 సంవత్సరాలలోను ప్రజలజీవన ప్రమాణాలను హెచ్చించడానికి, జాతి సంపదను పెంపొందించడానికి అశేష కృషి చేయగా, ప్రతిపక్షాలుమాత్రం కాంగ్రెసునువిమర్శిస్తూ, ఆందోళన కార్యక్రమాలతో అభివృద్ధి పథకాలకు అంతరాయం కలుగజేస్తున్నట్టు శ్రీ కామరాజ్ విమర్శించారు.

తొలి విజయం తెచ్చిన విజయవాడ

విజయవాడ లోకసభ నియోజకవర్గంనుంచి డాక్టర్ కె. ఎల్. రావు పోటీలేకుండా ఎన్నికకావడం కాంగ్రెసుకు తొలివిజయమని, అదే విధంగా ఆంధ్ర ప్రజలు కాంగ్రెసుకు వచ్చే ఎన్నికలలో అఖండవిజయం చేకూర్చగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ కామరాజ్ అన్నారు.

కమ్యూనిస్టుల వైఖరి ఆయన విమర్శిస్తూ, అతివాద కమ్యూనిస్టులు మావోనే నిందించడానికి వెనుకాడరని, ఇక కాంగ్రెసును విమర్శించడంలో ఏమి వున్నదని అన్నారు.

కాంగ్రెసు లక్ష్యం ప్రజాస్వామ్య సోషలిజం కాగా, కమ్యూనిస్టులు "శాస్త్రీయ సోషలిజం" స్థాపించాలనిఅంటున్నారని, "శాస్త్రీయ సోషలిజం" అనేది ఎక్కడ నుంచి ఊడి పడినదో అర్థంకాదని ఆయన అన్నారు.

"ప్రజాభిప్రాయానికి ఎన్నికలు గీటురాయి"

ప్రజాస్వామ్య దృక్పథంలో ఎన్నికలు ప్రజల అభిప్రాయాలు తెలుసుకొనడానికి దూర్చమని. అంతేగాని "కాంగ్రెసుకు ఓటు వేయరాదు" అనే ప్రతిపక్షాల నినాదం నిర్మాణాత్మకమైనదికాదని ఆయన అన్నారు.

20 సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన పురోభివృద్ధిని ప్రజాభిప్రాయాన్ని కాంగ్రెసు కోరదున్నదని, అయితే ప్రతిపక్షాలు ప్రచారం చేసుకొనడానికి ఆ విధమైన కార్యక్రమం లేకపోవడంతో గుడ్డి వ్యతిరేకతను రెచ్చగొడుతున్నాయని శ్రీ కామరాజ్ అన్నారు.

ప్రతిపక్షాల కలగూర గంప

సిద్ధాంత రీత్యా లేదా ఇతరత్రా ఉమ్మడి ప్రాతిపదిక లేని ప్రతిపక్షాలు, తమ తమ భిన్నాభిప్రాయాలతో నిర్దిష్ట లక్ష్యం లేకుండా ఏమి చేయదోలున్నవనే విషయం ఎవరూ, ఎక్కడా స్పష్టపరచడంలేదని ఆయనఅన్నారు.

ప్రత్యామ్నాయ కార్యక్రమం లేని ప్రతిపక్షాలవలన అరాజకం రాగలదని ఆయన హెచ్చరించారు.

దేశంలో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు విమర్శించడం పరిపాటి అయినదని, కాంగ్రెసు ప్రభుత్వాలు చెప్పు కార్యక్రమాలను విద్య, ఆరోగ్యం, నీటివనరుల కల్పన, పారిశ్రామిక ప్రగతి మున్నగు విషయాలలో అమలు జరిగినవని, ఆ విషయం ప్రతివారికి తెలుసునని అన్నారు.

ఇంకా చేయవలసిన కార్యక్రమం ఎంతో మిగిలిపోయినదని, దేశంలో కోటానుకోట్ల ప్రజలకు సరి అయిన తిండి, వసతి సదుపాయాలులేవని ఆయన అన్నారు

కాంగ్రెసు పరిపాలనలో కోటీశ్వరులు దురంతగా సంపన్నులయ్యారని విమర్శిస్తారని, అదే కోటీశ్వరుల ప్రయోజనాల రక్షణకు వున్న స్వతంత్ర పార్టీలో "నిరుపేదలు" ప్రతినిధులమని కమ్యూనిస్టులు చేతులు కలుపుతున్నారని అప్పుడు ఎవరు నిరుపేదల పక్షాన వున్నది ప్రజలు గుర్తించాలని శ్రీ కామరాజ్ అన్నారు.

కాంగ్రెసు పై విషప్రచారం మినహా దానిలో సత్యంలేదని శ్రీ కామరాజ్ అన్నారు.

దేశంలో వున్న "అరాజక పరిస్థితికి" ప్రతిపక్షాలు కారణమని శ్రీ కామరాజ్ అన్నారు. అంతేగాని కాంగ్రెసు ఎంత మాత్రం అందుకు కారణం కాదని ఆయన అన్నారు.

రౌలి విజయాన్ని చేకూర్చిన ఆంధ్ర ప్రజలు కాంగ్రెసుకు వచ్చే ఎన్నికలలో అఖండ విజయం చేకూరగలదని తాను ప్రగాఢంగా ఆశిస్తున్నట్టు శ్రీ కామరాజ్ తెలిపారు.

వచ్చే 20 రోజులలోను మంచి చెడ్డలను ఓటర్లు విమర్శనాదృక్పథంలో పరిశీలించి నిర్ణయం గైకొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ కామరాజ్ ప్రసంగానికిముందు నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రాజు అందరినీ స్వాగతపరుస్తూ, కాంగ్రెసు విజయానికి సర్వశక్తులా కృషిచేయగలమని అన్నారు.

విజయవాడ తూర్పు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు మాట్లాడుతూ విజయవాడ పట్టణాభివృద్ధికి కాంగ్రెసు చేసిన అనమాన కృషిని వివరించారు.

డాక్టర్ కె. ఎల్. రావు గారి సతీమణి శ్రీమతి వరలక్ష్మి మాట్లాడుతూ శ్రీ వెంకటరావు విజయానికి కృషి చేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

సామరంగంచౌక్ బహిరంగ సభ

మీవ ప్రజానీకానికి తెలిసి. పట్టు, పనిచేకూర్చడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని నేటి మధ్యాహ్నం విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ వివరించారు.

సమావేశానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ దాలయన దీరరాఘవులు స్వాగతం చెప్పారు. వివిధ సంఘాలు చేసిన కార్యక్రమాలు కాంగ్రెసు అభ్యర్థులకు పూలదండలు సమర్పించారు.

శ్రీ కామరాజ్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ

(మిగతా 3 వ పేజీలో)

"మురికినీటినికాదు, స్వచ్ఛమైన కృష్ణా జలాలను చూడండి"—కామరాజ్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31— విజయవాడ పట్టణం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వాతావరణం తెలుసుకొనడానికి కీలకమైనదిగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడొక సభలో అభివర్ణించారు.

విజయవాడ ఆంధ్రకు గుండెకాయవంటిదని, ఇక్కడ నాడీస్పందనం తెలుసుకొంటే ఆంధ్ర పరిస్థితి అవగాహన కాగలదని ఆయన అన్నారు.

కాంగ్రెసు సంస్థలో అవినీతి పెచ్చుపెరిగిపోయినదని ప్రతిపక్షాలు ఆరోపించడం జరుగుతున్నదని శ్రీ కామరాజ్ పేర్కొంటూ, సుందర పట్టణమైన విజయవాడను చూడడానికి ఎవరైనా వచ్చి, మురుగుకాల్వ ఒడ్డున కూర్చొని "అంతా దుర్గంధభూయిష్ఠం" అని అనడం సబబుకాదని, స్వచ్ఛమైన జలాలతో నిండిన కృష్ణానదిని కూడా తిలకించాలని అన్నారు.

అదే విధంగా కాంగ్రెసు సంస్థలోని "మాలిన్యాన్ని" కాకుండా, సంస్థ సాధించిన విజయాలను ప్రజలు గుర్తించాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తిచేశారు.

"కాంగ్రెసు అభ్యర్థుల విజయం తథ్యం"

మంగళగిరి సభలో శ్రీ కామరాజ్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, జనవరి 31— ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు అభ్యర్థులందరి గెలుపు తథ్యమని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నేటి మధ్యాహ్నం ఇక్కడి శ్రీ వెంకటేశ్వర టాకీస్ వద్ద జరిగిన సభలో ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో కాంగ్రెసువాదులందరు ఉత్సాహంగా కనిపించడం తమకు చాలా సంతోషప్రదంగా వున్నదని ఆయన వక్కాణించారు.

ప్రతిపక్షాలవారి ప్రచారాలను నమ్మక-ప్రజలందరు తమ ఓట్లను కాంగ్రెసు అభ్యర్థులకు ఇచ్చి వారు అత్యధిక మెజారిటీతో గెలుపొందడానికి తోడ్పడవలసినదిగా శ్రీ కామరాజ్ విజ్ఞప్తిచేశారు.

శ్రీ కామరాజ్ విజయవాడ నుంచి గుంటూరు వెడుతూ ఇక్కడ ఆగి, సానిక కాంగ్రెసు ఏర్పాటు చేసిన ఈ సభలో ఉపన్యసించారు. శ్రీ కామరాజ్ తమిళ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలుగులోకి తర్జుమా చేశారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి కూడా ఆయనతో వున్నారు.

ఈ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తులూబుందుల నాగేశ్వరరావు, సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటరామరెడ్డి, మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నరసింహస్వామి, వివిధ సంస్థల వారు, ప్రముఖులు శ్రీ కామరాజ్‌కు అఖండమైన స్వాగతమిచ్చి ఆయనను పుష్పమాలాలంకృతుని చేశారు.

గన్నవరంలో జరిగిన కాంగ్రెసు ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తున్న కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను, ఆయన ఉపన్యాసాన్ని అనువదిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని చిత్రంలో చూడవచ్చు

అనువాదకుల కొరత తెచ్చిన జటిల సమస్య

విజయవాడ, జనవరి 31— కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ తమిళ ప్రసంగాన్ని తెలుగులోకి తర్జుమా చేయడం జటిల సమస్యగా నేడొక సభలో ఎదురైనది.

ముందుగా విజయవాడ తూర్పు నియోజకవర్గం కాంగ్రెసుఅభ్యర్థి డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు శ్రీ కామరాజ్ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు.

అయితే ఆయన అనువాదం సమగ్రంగా సముచితంగా లేకపోయినదని భావించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వయంగా అనువదింప ప్రయత్నించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా అనువాదంలో చిక్కులు ఎదుర్కొనవలసి వచ్చినది. శ్రీ కామరాజ్ పెక్కు పర్యాయాలు చెప్పినదే చెప్పవలసి వచ్చినది.

ఈ పరిస్థితి చూచి సభకు హాజరయిన ఒక తమిళియన్ స్వచ్ఛందంగా తాను అనువదింపగలనని వేదిక వద్దకు వచ్చారు.

ముఖ్యమంత్రి అందుకు సమ్మతించారు. అయినప్పటికి చిక్కు తొలగిపోలేదు. కొత్తగా వచ్చిన వారికి తెలుగు సరిగారాదు. సరిఅయిన అనువాదకుని తీసుకురానందుకు సభికులకు ముఖ్యమంత్రి విచారం తెలియజేశారు.

అశోకమెహతా సభలో మహిళా ప్రదర్శకుల అల్లరి

చీరె, గాజుల బహూకరణ, వేదికపైకి రాళ్ళు, చెప్పులు వగైరాల విసరివేత

అహ్మదాబాద్, జనవరి 31—

పంచకువా వద్ద జరిగిన కాంగ్రెసు ఎన్నికల సభలో కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోకమెహతా ప్రసంగాన్ని కొనసాగనివ్వకుండా గోవధ నిషేధ ప్రదర్శకులు అంతరాయాన్ని కలిగించారు.

పోలీసుల సహాయంతో శ్రీ మెహతా వేదికపైకి వచ్చి ఉపన్యాసాన్ని ప్రారంభించిన పదిహేను నిమిషాలలోనే ప్రదర్శకులు జరిపే గోలవల్ల ఆయన వేదిక దిగిపోవాల్సి వచ్చింది.

పంచకువా నియోజకవర్గం నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి బ్రహ్మకుమార్‌భట్ ప్రసంగం కూడా ప్రదర్శకుల నినాదాలఅరుపులతో ఆగిపోయింది.

వేదికపై శ్రీ అశోక మెహతా ఉన్న ఆ కొద్ది సమయంలోనే గో సంరక్షణ ఉద్యమ నాయకులు శ్రీమతి శారదాబెన్ అశోక మెహతాకు ఒక చీరెను, కొన్ని గాజులను సమర్పించారు. కొన్ని రాళ్ళు చెప్పులు కూడా వేదికపై పడ్డాయి. ఈ రాళ్ళ వర్షం నుంచి అశోకమెహతాకు రక్షణగా ఇవ్వడానికి ఒక కాంగ్రెస్ వాలంటీరు మడతకుర్చీని అడ్డంగా పట్టుకున్నాడు.

ఈ సమావేశానికి వచ్చేముందు అహ్మదాబాద్ పరిసరాలలో పెక్కు సమావేశాలలో శ్రీ మెహతా ప్రసంగించారు. సమావేశం పదిహేను నిమిషాలకు ప్రారంభమవుతుండగా దాదాపు రెండువందల మహిళా వాలంటీర్లు గోవధ నిషేధ నినాదాలుచేస్తూ, ఉరేగింపుగా వచ్చినసమావేశంలో కూర్చున్నారు. వారుపాటలు పాడుతూ, నినాదాలుచేస్తూ సభలో గోలచేశారు. సమావేశానికి వచ్చిన నగర కాంగ్రెస్ నాయకులను తమ అరుపుల ద్వారా గేలిచేశారు.

కాంగ్రెస్ సేవాదళ వలంటీర్లు వేదికపై కూర్చున్న నాయకులకు రక్షణ ఇవ్వ ప్రయత్నించిన కొన్నిరాళ్ళు, చెప్పులు వచ్చి వేదికపై పడినవి.

శ్రీ మెహతా వేదికపైకి వచ్చిన తర్వాత శ్రీమతి శారదాబెన్ ముందుకు వచ్చి తమలకు చెదరిపోయారు.

మామతో అల్లుని పోటీ

ఉత్తర బెంగాల్‌లోని మైనాగురి నియోజకవర్గం నుంచి

జల్‌పాయ్‌గురి, జనవరి 31— ఉత్తరబెంగాల్‌లోని మైనాగురి నియోజకవర్గం నుంచి జనవరి ఎన్నికలలో మామతో అల్లుడు పోటీ చేస్తున్నాడు. ఇది రిజర్వుడు నియోజకవర్గం. అల్లుడు బంగ్లా కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి. మామ అధికార అభ్యర్థి.

అల్లునిపేరు హరిమోహన్ బర్మన్, మామ జోగేశ్వర్‌రాయ్. అల్లుడు మామకు అనుకూలంగా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన నిరాకరించారు. వీరిద్దరు ప్రస్తుత కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. భూపేంద్రదేవ్ రాయ్‌కాట్‌తో పోటీచేస్తున్నారు.

కేరళ గవర్నర్ శ్రీ భగవాన్ సాహే ఫిబ్రవరి మూడవ తేదీన అఖిల భారత వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేయనున్నట్టు తిరువేంద్రంవార్త.

కాసు కలసుమెహతాకు అందిచ్చారు. తర్వాత ప్రదర్శకులు ముందుకు త్రోసుకొనిరావడం ప్రారంభించారు. ఒక రాయి వచ్చి శ్రీ భట్ ముక్కుకు తగిలింది. మహిళా ప్రదర్శకులు రభసను ప్రారంభించారు ఈ గోలకు, అంతరగోళానికి విసిగి సభను ముగించివేశారు. శ్రీ మెహతాను పోలీసులు నెమ్మదిగా కారులో ఎక్కించారు. రెండు అవులు సభవైపుకు తరుముకొని వచ్చేసరికి సభికులు నలువైపులకు చెదరిపోయారు.

పూరీ శంకరాచార్య నిరశనదీక్ష విరమణ

73 రోజులు సాగిన వ్రతం ముగింపు

పూరీ, జనవరి 31—

పూరీ శంకరాచార్య నేటి మధ్యాహ్నం మూడు గంటలకు తననిరాహారదీక్ష విరమించారు. గోవధ నిషేధం సమస్యపై ఇప్పటికి 73 రోజులుగా శ్రీ శంకరాచార్య నిరశనవ్రతం సాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

చూడకు-చూడకు-మరి అంతగా-చూడకు-
చూడకు-చూడకు-చూడకు-చూసినందుకు
తిరిగి తిరిగి నను చూడకు!

పూర్ణా రివిజన్

గౌరీ ప్రొడక్షన్స్ వారి
గోపాలుడు భూపాలుడు
నిర్మాత: కె.భావనారాయణ దర్శకత్వం: జి.విశ్వనాథం

1967 ఫిబ్రవరి 1 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
పుష్య బహుళ సప్తమి
సప్తమి : రా॥ 9-30 చిత్త : ప॥ 11-26
వర్జ్యం : సా॥ 4-40 నుంచి 6-10 వరకు

• • •

1967 ఫిబ్రవరి 2 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
పుష్య బహుళ అష్టమి
అష్టమి : రా॥ 7-19 స్వాతి : ఉ॥ 9-50
వర్జ్యం : ప॥ 3-08 నుంచి 4-39 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

హర్షించదగు చర్య

శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి తమ నిరాహారదీక్షను విరమించినట్టు వార్త రాగానే, శ్రీ శంకరాచార్యులవారు కూడా ఇదే నిర్ణయం చేయగలరన్న ఆశాభావం సర్వత్రా కలిగింది. ప్రజలకు ఆశాభంగం కలిగించకుండా ఆచార్యులవారు సయితం నేడు దీక్ష విరమించడం కొనియాడదగిన విషయం.

శ్రీ బ్రహ్మచారి గోవధ నిషేధ ఉద్యమ సందర్భంగా ఏర్పడిన గోరక్షా మహాభియాన సమితి అధ్యక్షులు. ఆచార్యులవారు పూరీలోని గోవర్ధనపీఠం అధిపతులు. ఇరువురు 72రోజులుగా నిరాహార దీక్ష సాగించారు. ఇన్ని రోజులు ఆహారాన్ని వర్జించి బ్రతికి బయటపడినవారు అరుదు. తమ దీక్షను జయప్రదంగా ముగించినందుకు వారిని అభినందించాలి.

అయినా ఒక విషయం చెప్పక తప్పదు. వారు తమ దీక్షలను నిజానికి ఎన్నడో ముగించి వుండవలసింది. ఇన్నాళ్ళు కొనసాగించి ఈ సమస్య పరిష్కారాన్ని ఇన్ని చిక్కులలోపెట్టి వుండవలసింది కాదు.

అసలు మా సంపాదకీయ వ్యాసాలలో మొదటినుంచి మేము విజ్ఞప్తి చేస్తున్నట్టు ఈ సమస్యపై నిరశనదీక్ష పనికిరాదనే సమర్థించారని చర్య. గోవధ నిషేధం తక్షణం జరగవలెనా లేదా అనే విషయమై ఎవరి అభిప్రాయాలు వారికి వుండవచ్చు. కాని, దాన్ని సాధించడానికి రాజ్యాంగ సమ్మతమైన, ప్రజాస్వామ్య విహితమైన పద్ధతులుండగా నిరశన దీక్షల ద్వారా ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసి, బలాత్కారంగా నిర్ణయం చేయించబూనడం అనుచితమని మా దృఢ విశ్వాసం.

గోవధ నిషేధ సాధనకు అవలంబించవలసిన పద్ధతులపై ఉద్యమ నాయకులలోనే భిన్నాభిప్రాయాలు పొడచూపాయి. ఎవరో కొందరు మరీ వితండవాదులు తప్ప మిగతా వారు ప్రజాస్వామిక మార్గాలలోనే ప్రభుత్వం చేత శాసనం చేయించడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. అట్టి వితండవాదులే శ్రీ బ్రహ్మచారి, శంకరాచార్యులవారు ఇన్నాళ్ళుగా నిరశన దీక్షను సాగించే విధంగా ఒత్తిడి చేసినట్టు భావించాలి. ముందుగా దీక్షా విరమణకు సుముఖతను వెల్లడించిన శ్రీ బ్రహ్మచారికి మతి చాంచల్యం సంభవించినట్టుకూడా వారు ప్రచారం చేశారట. ఏమైనా చివరకు అట్టివారి ఒత్తిడిని త్రోసిరాజని శ్రీ బ్రహ్మచారి సముచిత నిర్ణయమే చేయడం, ఆయన వెనుక శ్రీ శంకరాచార్యులవారు కూడా దీక్షా విరమణ చేయడం సంతోషించదగింది.

శ్రీ బ్రహ్మచారి దీక్షా విరమణ తర్వాత గోరక్షా సమితి నాయకులు కొందరు సమావేశమై, గోవధ నిషేధం ఆవశ్యకతను గురించి ప్రజలకు నచ్చచెప్పాలని నిర్ణయించారు. ఇదే సరియైన పద్ధతి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి సమస్యపైన విభిన్నాభిప్రాయాలుంటాయి. అధిక సంఖ్యాకులను తమవాదం వైపు త్రిప్పుకొనడానికి ఎవరైనా ప్రయత్నించాలిగాని, బలాత్కారంగా తమ అభిప్రాయాలను రుద్దడానికి యత్నించరాదు.

గోవధ నిషేధం సమస్యపై ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించడానికి ప్రభుత్వం ఇదివరకే సంసిద్ధతను ప్రకటించింది. ఈ సమస్యపట్ల తన సానుభూతిని కూడా వ్యక్తం చేసింది. ఇంతకంటె ఏ ప్రభుత్వమైనా చేయగలిగింది ఏమీ వుండబోదు. నిరాహార దీక్షల ద్వారా ఒత్తిడి తెచ్చి నిర్ణయాలు చేయించడం మొదలుపెడితే ఏ ప్రభుత్వం సవ్యంగా పరిపాలించలేదు. క్రమంగా ప్రభుత్వమే లేని అరాజక పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత ప్రభుత్వం తనంతట తాను సవ్యమైన నిర్ణయానికి రావడానికి వీలుగా ఆచార్యులవారు, శ్రీ బ్రహ్మచారి దీక్షా విరమణ చేయడం హర్షించదగింది.

విగ్గుల ఫ్యాక్టరీ

చొరవ, సాహసం, తెలివితేటలు వుండాలే గాని, ఎంత పనికిమాలిన వస్తువునైనా సమాజానికి పనికివచ్చేదిగా తయారు చేసుకోవచ్చు. దీన్నే నిరూపిస్తున్నది మద్రాసు సమీపంలో అంబత్తూరు వద్ద నిర్మించిన విగ్గుల ఫ్యాక్టరీ.

దక్షిణాది రాష్ట్రాలలోని దేవాలయాలలో, ముఖ్యంగా తిరుమల-తిరుపతి దేవస్థానంలో కుప్పలు తెప్పలుగా లభించే మానవ కేశసంపదను చూసి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు ఒకానొక శుభ ముహూర్తాన అద్భుతమైన ఆలోచన పుట్టింది. ఏ ఆపద వచ్చినా దేవునికి తల నీలాలు సమర్పిస్తామని మొక్కుకునే ఆచారం అనాదిగా దక్షిణభారతంలో వున్నది. ఈ విధంగా మొక్కుకునే భక్తుల సంఖ్య నానాటికి హెచ్చుతున్నదే తప్ప తగ్గడం లేదు. అందులో తిరుపతి వేంకటేశ్వరస్వామికి అన్ని రకాల మొక్కుబడులలోకి శిరోజాల మొక్కుపైనే మక్కువ ఎక్కువ. ఏటా వేలాది, లక్షలాది భక్తులు వచ్చి తలకట్టు సమర్పించుకుంటున్నారు. మొక్కు తీరేవరకు భక్తులు కేశాలను పెంచుతారు కనుక, స్త్రీలుకూడా తగుసంఖ్యలో శిరోజాలను సమర్పించే ఆచారం వుంది కనుక, పొడుగాటి వెంట్రుకలు అక్కడ లభ్యమవుతాయి. అనంతమైన ఈ కేశసంపదను విగ్గులుగా మార్చి విదేశాలకు ఎందుకు ఎగుమతి చేయకూడదు?

ఏదెనిమిదేళ్ళనుంచి అమెరికాలో స్త్రీలకు విగ్గులపై ఆసక్తి ఎక్కువైందట. అమెరికన్ స్త్రీలను చూసి యూరపియన్ దేశాలలోకూడా విగ్గుల ఫ్యాషన్ ప్రారంభమైంది. ఈ మోజును మనం లాభసాటిగా ఎందుకు వినియోగించుకోరాదు?

ఇదే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు తట్టిన మంచి ఆలోచన. దాని ఫలితమే అంబత్తూరులో నిన్న వెలసిన "విగ్ ఇండియా" ఫ్యాక్టరీ. పాశ్చాత్యులకు నచ్చిన విధంగా రకరకాల ఫ్యాషన్‌లలో విగ్గులు తయారు చేయడానికి కావలసిన ఆధునిక యంత్రసామగ్రితో నిర్మించిన ఈ ఫ్యాక్టరీకి పెట్టుబడిరూపాయ 15 లక్షలకు మించలేదు. దీనితో పోల్చితే విగ్గుల ఎగుమతిద్వారా విదేశీ ద్రవ్యం రూపంలో వచ్చే ఆదాయం చాలా గణనీయమైనది. ఏడేళ్ళలో 17 కోట్ల రూపాయల విలువగల విగ్గులను ఎగుమతి చేయడానికి కార్పొరేషన్ అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్నది. మొదటి ఏడాదిలోనే ఒక కోటి రూపాయల సరకు ఎగుమతి కాగలదట. మూడేళ్ళ తర్వాత ఏటా మూడు కోట్ల రూపాయలకు తగ్గకుండా సరకును ఎగుమతి చేయవచ్చునట.

ఇక్కడ మేము చెప్పవచ్చిన విషయం ఒకటే. ఇంత మంచి ఆలోచన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎందుకు రాలేదు? అంబత్తూర్ ఫ్యాక్టరీ ముడిసరుకుకోసం ప్రధానంగా ఆధారపడేది తిరుపతి దేవస్థానం పైనే. అది ఆంధ్రప్రదేశ్‌లోనిది. దాన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకుని వుండవచ్చుగదా? ఆ ఫ్యాక్టరీని మన రాష్ట్రంలోనే, మన పెట్టుబడితోనే నిర్మించుకుని వుంటే ఆ ఘనత మనకే దక్కేదిగదా? విదేశీ ద్రవ్యార్జనవల్ల ప్రయోజనాన్ని మన రాష్ట్రమే పొందేదిగదా? దీన్ని కేంద్ర ప్రభుత్వానికి, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు ఎందుకు వదిలిపెట్టవలసి వచ్చింది?

వనరులు వుండగానే సరిపోదు. వాటిని వినియోగించుకునే తెలివితేటలుండాలి. అవకాశాలు లేవని చేతులు ముడుచుకుని కూర్చోవడం అసమర్థుల లక్షణం. చొరవగలవాడికి అవకాశాలు వాటంతట అవే వస్తాయి; లేదా స్వయంగా వాటిని సృష్టించుకుంటాడు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి వుండడానికి మనలో ఇట్టి చొరవ, సాహసం లోపించడమే ప్రధాన కారణమని చెప్పక తప్పదు.

ప్రతిపక్షాల "పంచకూళ్ల కషాయం"

మద్రాస్ నగరంలో ఒకటి, రెండువారాలుగా ముఖ్యమైన రోడ్లపై ఎక్కడ చూసినా రంగు కాగితాల తోరణాలే. సముద్రతీరానవున్న పురిశృమీద రంగు రంగుల పతాకాలు. ఈ పతాకాలలో ముఖ్యంగా రెండు కంటికి తగులుతాయి—సగం నలుపు, సగం ఎరుపు కలది ఒకటి (ఇదే ద్రవిడ మున్నేత్ర కడుగంవారి పార్టీ పతాకం); మధ్య చరభాగల త్రివర్ణ పతాకం రెండవది. (ఇది కాంగ్రెసుపార్టీ పతాకమని అందరికీతెలిసిన విషయమే). ఈ తోరణాల ఆడంబరాన్ని బట్టి, పతాకాల పటాటోపాన్ని బట్టి పార్టీల బలాబలాలను పూర్తిగా నిర్ణయించడం సులభమైన పని కాదు. కాని, ఒకటి మాత్రం దీనివల్ల గ్రహించవచ్చు. అదేమిటంటే ఈ నెలలో జరగబోయే ఎన్నికలలో మద్రాసు నగరంలోనే గాక, రాష్ట్రం మొత్తం మీదనే నిజమైన పోటీ ఈ రెండు రాజకీయపక్షాల మధ్యనే అన్న విషయం.

ఎన్నికల ఒడంబడిక

అయితే, ఇతర పక్షాలేవీ ఎన్నికలలో నెగ్గడానికి కృషి చేయడంలేదని దీనిఅర్థం కాదు. ఏ పార్టీకి చెందని ఇండిపెండెంట్ అభ్యర్థులను మినహాయిస్తే పోటీచేస్తున్న పక్షాలు దాదాపు పదివరకు వున్నాయి. వాటిలో ఏడు ఈ ఎన్నికలలో ఒకటిగా పనిచేసి తమ ముఖ్య ఆదర్శాన్ని సాధించుకోవాలనే మనో నిశ్చయంతో ఒక ఒడంబడిక కుదుర్చుకున్నాయి. ఆ ముఖ్య ఆదర్శం ఏమంటే—దాదాపు రెండు దశాబ్దాలకుపైగా ఈ రాష్ట్రంలోనే గాక కేంద్రంలోను, ఇతర రాష్ట్రాలలోను నిరాఘాటంగా పదవిలోవున్న కాంగ్రెసు పార్టీని ఓడించడమే.

ఇది అంత సులభసాధ్యమైన పని కాదని వారికి తెలియకపోలేదు. తెలిసి వుండడంవల్లనే వారందరు ఈ ఒడంబడిక చేసుకున్నారని వూహించవచ్చు. డి. ఎం. కె. కు మద్దతు ఇస్తున్న పార్టీలలో చెప్పుకోతగ్గవి—స్వతంత్ర పార్టీ, ముస్లిం లీగు, కమ్యూనిస్టు (వామపక్షం), తమిళ్ అరసుకుడగం (ఎమ్. పి. శివజ్ఞానగ్రామణి దీనికి నాయకుడు), ఫార్వర్డ్ బ్లాకు, ఉయ్ తమిల్స్—(మేము తమిళులం— అనే ఈ పక్షానికి "దినతంతి" అనే దైనిక పత్రిక సంపాదకుడు ఎస్.బి. ఆదిత్యన్ నాయకుడనుకుంటాను). ఆ మధ్య మద్రాసు నగరానికి కొంత దూరంలో జరిగిన పెద్ద రాజకీయ సమావేశంలో ఈ పార్టీల నాయకులంతా ఒకే వేదికపై కూర్చుని స్నేహసుహృద్భావాలను దిగ్గర్గగా ప్రకటించుకున్నారు. ఉపన్యాసాలు విన్న వేలకొలది శ్రోతలందరు ఆనందించి, హర్షధ్వానాలు చేసి వుంటారు.

వోటర్ల సందేహాలు

కాని, కొంచెం ఆలోచించి తరచి చూచేస్వభావంగల వోటర్లకు రెండు మూడు ధర్మ సందేహాలు వచ్చి నాయంటే ఆశ్చర్యం లేదు. ఈ సందేహాలను "హిందూ" మొదలైన దార్యతాయుతమైన పత్రికలు కూడా వ్యక్తపరచాయి. ఒకటి-ఈ ఎన్నికలలో ఒడంబడిక కుదుర్చుకున్న రాజకీయ పక్షాలలో రాజకీయ సిద్ధాంతాలలో గాని, ఆర్థిక దృక్పథంలోగాని, సాంఘిక వ్యవస్థకు రూపుదిద్దే విషయంలోగాని ఏమాత్రం సారూప్యం, సామీప్యం వున్నదా? డి.ఎం.కె. ముఖ్యసిద్ధాంతం తమిళ ప్రజల పూర్వ దౌన్నత్యాన్ని పునరుద్ధరించి, బ్రాహ్మణ నిరంకుశత్వాన్ని అంతమొందించి, హిందీ భాష ప్రాబల్యాన్ని కనీసం దక్షిణాపథంలో అరికట్టి, తమిళ, ఆంధ్ర, కేరళ, కన్నడ ప్రజల సందరినీ కూడగట్టుకుని, "ద్రవిడహం" (ద్రవిడరాజ్యం) స్థాపించాలని! స్వతంత్రపార్టీకి ఈ విధంగా ఉత్తర దక్షిణ భేదాలంటూ లేవు. పన్నులు తగ్గించి, చెట్టుబడిదారులు స్వైరవిహారం చేయడానికి సదుపాయాలు కల్పిస్తే, మన ఆర్థిక వ్యవస్థ చక్కబడి, దేశం ధన ధాన్య సంపత్తిలో తులతూగుతూవుండగలదని వారి కల. అధికార భాష విషయంలో డి. ఎం. కె. తమిళం అంటే, స్వతంత్ర పార్టీ ఆంగ్లం అంటుంది. ముస్లింలీగ్‌కు ముస్లిం ప్రజల ప్రత్యేక హక్కులు తప్ప మిగిలిన విషయాలంతగా

పట్టించుకోవలసిన అగత్యంలేదు. "ఇస్లాముకు అపాయం" అన్న నినాదం వారి అంబుల పొదిలోని బ్రహ్మాస్త్రం.

అతివాద కమ్యూనిస్టులు

ఇక పోతే, వామపక్ష కమ్యూనిస్టులకు దేశభక్తి అనే మాటకు దేశ, కాల, పరిమితులుండవు. రష్యాలో ప్రస్తుతం అమలులోవున్న సామ్యవాద సిద్ధాంతాలు కూడా పేలవంగా కనబడి, చైనావైపు వారి విప్లవాత్మక దృష్టి మళ్ళుతున్నది. వారికి ఉత్తరాది, దక్షిణాది వారనే భేదంలేకపోవడం మంచిదే కాని, "దేశ భక్తులు", "దేశద్రోహులు" అన్న కిందకు నిర్వచనాలు కూడా మామూలు ప్రజలలో అమలులో వున్నట్టుగాక వాటికి వ్యతిరేకంగా వుంటాయి. మిగిలిన రెండు మూడు పార్టీలకొన్ని పరిమిత ప్రాంతాలకు చెంది, కొన్ని కులాల వోట్లపై ఆధారపడే చిల్లర పార్టీలు లెక్కలోకి వస్తాయి. అవి అన్నీ కలిసి డి. ఎమ్. కె. ను బలపరిస్తే కాంగ్రెసును పెరియార్ నాయకర్‌గారి ద్రవిడ కడుగం (డి. కె.) ప్రోత్సహించినంత కంటె ఫలితం ఎక్కువ వుండబోదు. ఈ పార్టీల కాంగ్రెసువ్యతిరేకత అనే ఆశయానికి సిద్ధి చేకూరే పక్షంలో. నిజంగా పూర్తి మెజారిటీ వచ్చే పరిస్థితిలో (అది ఎంతో అనుమానాస్పదం అనుకోండి), ఈ ఏడు పార్టీల ప్రతినిధులందరు పొత్తు పదుర్చుకుని, ఒకే మాటపై నిలచి, ఒకే త్రాటిపై నడిచి, కొత్తప్రభుత్వాన్ని సుస్థిరంగా నెలకొల్పగలరా? ఒకవేళ పేరుకు ప్రారంభించినప్పటికీ అది మూణ్ణాళ్ళ ముచ్చటగా పరిణమించదా? నాలుగైదు ఏళ్ళపాటు ప్రజలకు మనశ్శాంతి నివ్వగలుగుతుందా? ఎలా జరుగుతుందో ఎవరు చెప్పగలరు?

తీవ్రమైన పోటీ

డి. ఎం. కె. పార్టీ నాయకులు మాత్రం వారి బలాన్నంతటిని మద్రాసు నగరంలో కేంద్రీకరించినట్టు తెలుస్తున్నది. వారి ముఖ్య నాయకులంతా, సి. ఎన్. అన్నాదురై, వి. ఆర్. నెడుంచెడియన్, ఎం. కరుణానిధి, పతిఅళగన్ మొదలైనవారంతా మద్రాస్ నగరంలోని స్థానాలకే, పార్లమెంటుకు గాని అసెంబ్లీకిగాని నిలబడ్డారు. అన్నిటికంటె ఎక్కువ తీవ్రమైన పోటీ మద్రాస్ నగరంలోని దక్షిణ ప్రాంతపు పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించినది. దీనిలో డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ అన్నాదురై—కాంగ్రెస్ అభ్యర్థి, కార్మికనాయకుడు శ్రీ కె. గురుమూర్తి. దీనిలో ఎవరు నెగ్గుతారన్నది ఇక్కడ అందరినీ వేధిస్తున్న ప్రశ్న. డి. ఎం. కె. స్థాపకుడు, మూలపురుషుడే గాక, తమిళ భాషలో తన ఉద్రేకపూరితమైన ఉపన్యాసాలతో సామాన్య ప్రజలను మంత్రముగ్ధులను చేయగలశక్తి శ్రీ అన్నాదురైకు వుందని చెప్పుకుంటారు. అలాంటి వ్యక్తిని ఓడించడం కాంగ్రెసుకు కూడా కష్టసాధ్యమే. అయినా, ఉపన్యాసాలు వినడం ఒక దంటు, వోట్లువెయ్యడం మరొక వంతు. మద్రాసు నగర ఉత్తర ప్రాంతపు నియోజకవర్గంలో మరొక కార్మిక నాయకుడు- ఎన్నో ఉద్యమాలలో అరిటేరిన శ్రీ ఆంథోని విన్నె కాంగ్రెసు తరఫున నిలబడ్డారు. ప్రత్యర్థి ఒక ముఖ్య డి. ఎం. కె. నాయకుడు. నగరంలో మాత్రం డి. ఎం. కె. పలుకుబడి, ప్రత్యేకంగా మురికివాడలలోని వెనుకబడ్డ ప్రజలపై ఎక్కువగా వున్నట్టు అందరికి కనబడడం మాత్రం నిజం. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలలో పరిస్థితి దీనికి వ్యతిరేకంగా వుందని కాంగ్రెసు అభిమానుల అంచనా.

"కోరా"వారి కలంకారీ కళాఖండాలు

"కలంకారి" అంటే ఏమిటో మద్రాసు నగరంలో ఆంధ్రేతరులకు ఇంతకుముందు అసలే తెలియదని చెప్పినా సత్యదూరం కాదు. ఇప్పుడు కొంతకాకపోతే కొంతవరకైనా తెలియవచ్చిందంటే దీనికి బాధ్యులు, ఈ కళ విషయంలో పునర్వికాసానికి ఒక దశాబ్దికిపైగా నిర్విరామమైన కృషి సలుపుతున్న శ్రీకోడూరి రామమూర్తి. కలంకారీ పద్ధతిలో తయారైన గొప్ప గొప్ప కళాఖండాలను మారుమూలలలోవున్న దేవాలయాల నుంచి, ఇతర చోట్ల నుంచి సేకరించడమేగాక, ఈ సంప్రదాయ పద్ధతిలో కళాకారులకు శిక్షణనివ్వడానికి, కోరాకలంకారీ ఆర్ట్ సెంటర్‌లో కొన్ని సంవత్సరాలుగా ఏర్పాట్లు చేసి వున్నారు. "కోరా"గారి విషయంలో మరొక గొప్ప విశేషమేమంటే, కలంకారీ పరికరాలను వుపయోగించి, ఆయన కొన్ని అందమైన ఆధునిక చిత్రాలను తయారు చేశారు. వాటిలో కొన్ని "అబ్‌స్ట్రాక్ట్" కళాశైలిలో చేసిన ప్రయోగాలు. వీటిలో ఉత్తమమైనవి ఈ అదునాతన రీతులలో హేమాహేమీలుగా పేరుపొందిన చిత్రకారులు తైలచిత్రాల కేమాత్రమూ తీసిపోవని కళారంగంలో అరిటేరిన అనుభవజ్ఞులఅభిప్రాయం. ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. అనంతనారాయణన్, అమెరికా సమాచారశాఖ డైరెక్టర్ పాల్ కె. మారిస్‌లు మద్రాసులో జరిగిన కళాప్రదర్శనలో శ్రీ కోరాను అభినందించారు. బొంబాయి, ఢిల్లీ నగరాలలో ఇదివరకే జరిగిన ఈ కళా ప్రదర్శన ఫిబ్రవరి తరువాత కలకత్తా నగరంలో కూడా జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

నగరంలో తెలుగు నాటకాలు

తెలుగు నాటకాలు, ఏ కారణంచేతనైతేనేమి, కరువైన ఈ నగరంలో ఒక వారం రోజులపాటు రోజుకు రెండు, మూడు, నాలుగు లెక్కను నాటకాలు ప్రదర్శిస్తారంటే సంతోషించని ఆంధ్ర కళాభిమాని లుండరు. నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడమీ తరఫున నిర్వహింపబడే నాటక కళాపరిషత్ అధ్వర్యాన ఈ నాటక ప్రదర్శన పోటీల కార్యక్రమం జనవరి చివరివారంలో జరిగింది. ప్రదర్శించిన పాతిక, డుమ్పై నాటకాలలో రెండు మూడయినా ఉత్తమ శ్రేణికి చెందినవి తేలగలవని నిర్వాహకులు, ప్రేక్షకులు ఆశిస్తున్నారు.

—హేమలతా ఆంజనేయులు.

"ప్రజలు విధించే ఏశిక్షకైనా సిద్ధమే"

శ్రీ మహావీర్ త్యాగి ప్రకటన

డెహరాడూన్, జనవరి 31— ఓటర్లు తనపై ఏ శిక్ష తీసుకున్నా అనుభవించేందుకు తాను ఫిబ్రవరి అయిదవ తేదీన డెహరాడూన్ బజారు మీదుగా సూటికైనా రొడ్డుగుండా నడచివెళ్ళగలనని లోకసభ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మహావీర్ త్యాగి నేడు తెలిపారు.

తాను గత 43 సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానాలు తనను బలపరచేవారికి నచ్చకపోతే వారు తనను రాళ్ళతోకొట్టి చంపవచ్చునని, వారు విధించే శిక్షను అనుభవించడానికి తాను సిద్ధపడగలనని త్యాగి అన్నారు.

జనవరి 22వ తేదీన డెహరాడూన్‌లో జరిగిన ఎన్నికల సభలో తనపై ప్రజలు చెప్పులు, రాళ్ళు విసిరారన్నవార్తాన్ని త్రోసిపుచ్చుతూ త్యాగి పై ప్రకటన చేశారు.

శ్రీ పట్నాయక్ చిత్ర, శిల్పకళా వైశిష్ట్యం

విజయవాడ పౌరుల ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31— గుంటూరులోని మహిళా కళాశాలలో శిల్పాచార్యుడుగా పనిచేస్తున్న శ్రీ సి. ఎస్. ఎన్. పట్నాయక్ శిల్ప, చిత్రకళా వైదగ్ధ్యం విజయవాడ పౌరులను విశేషంగా ఆకర్షించిందని చెప్పాలి.

ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యాన గత మూడు రోజులుగా ఏలూరుపేటలోని భారతీయ మహిళామండలి భవనంలో శ్రీ పట్నాయక్ శిల్ప, చిత్రకళా ప్రదర్శనం జరిగింది.

శ్రీ పట్నాయక్ మద్రాసులోని ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో డిప్లొమా పొందారు. ఆయనకు ఒక్క చిత్రలేఖనంలోనే కాక, శిల్పకళలోకూడా ప్రతిభ వుండడం విశేషం. ముఖ్యంగా "స్కెచ్" గీయడంలోఆయన సిద్ధహస్తులు. ఆయన రేఖలలో జీవం తొణికిసలాడుతుంది. ఇందుకు ఉదాహరణలుగా ఈ ప్రదర్శనలోని "స్త్రీ", "కొండజాతి స్త్రీ", "హార్వెస్టుమన్", "గ్రామీణ వనిత", "హరిదాసు" మొదలైన చిత్రపటాలను పేర్కొనవచ్చు. ముఖ్యంగా శ్రీ పట్నాయక్ రూపకల్పనచేసిన శ్రీనెహ్రూ చిత్రం అందరిని ఆకర్షిస్తుంది.

శ్రీ పట్నాయక్ చిత్రించిన "రేడియో" అన్న చిత్రం చైనా, జపాన్, రష్యా, పోలాండ్, జర్మనీలో ప్రదర్శింపబడింది.

తైలవర్ణ చిత్ర రచన అంటే శ్రీ పట్నాయక్‌కు ఎక్కువ యిష్టం. తాను గీయదలచుకున్న చిత్రానికి ఆయన మనస్సులో రూపకల్పన జరగగానే వెంటనే ఆయన దానికి కాగితంపై "బాట్‌లైన్" గీసివేస్తారు. అంటే ఇక ఆ "బాట్‌లైన్"ను ఆయన మార్చడమంటూ వుండదు. మొదట ఆయన కుంచె చిత్రించిన రేఖలే అంతిమమైనవి. తర్వాత ఆ "బాట్‌లైన్"ను విమర్శిస్తూ ఆయన కుంచె వర్ణాలను చిత్రిస్తుంది.

శ్రీ పట్నాయక్ చిత్రించిన "బాలబొమ్మలు" అన్న చిత్రం హంగరీ, రుమేనియా, బల్గేరియా మొదలైన దేశాలలో ప్రదర్శింపబడి, కళాభిజ్ఞుల ప్రశంసలు పొందింది.

వివిధ వర్ణ సమ్మేళనంలో ఆయన కుంచె తన లక్ష్యంలోని "డైమెన్షన్స్"ను సృష్టించగలదు. అంటే ఒక చదునైన ఉపరితలంపై ఉపరితలాలను, రవళికలను, అతి ధ్వనులను రంగుల మిశ్రమం సమ్మోహనాలతో ఆయన సృష్టించగలరు.

శ్రీ పట్నాయక్ చిత్ర, శిల్పకళలలో దేనిలో మిన్న అని చెప్పలేము. ఆయన శిల్పాలలో జీవకళ పుట్టిపడుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తోను, కంచులోను ఆయనశిల్పాలు తయారు చేశారు. ఆయన తయారుచేసిన ప్రతిమలలో క్రీస్తు, స్వామి చిన్మయానంద, డాక్టర్ ఎ.ఎల్. నారాయణ, శ్రీ జూషువా, శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి మొదలైన వారివి వున్నాయి. అన్నింటికంటె విశేషం ఆయన పని చేస్తున్న కళాశాల తోటమాలి ప్రతిమ కూడా ఈ ప్రదర్శనలో వున్నది.

శ్రీ పట్నాయక్ చిత్ర, శిల్పకళా ప్రదర్శనను ఈ మూడు రోజులలోను సుమారు వెయ్యిమంది కళాభిమానులు తిలకించి ఆయన కృషిని ప్రశంసించారు. ఈ ప్రదర్శన నేటితో ముగిసినది.

శ్రీ సంజీవయ్య ఆరోగ్య పరిస్థితి

ఆస్పత్రి గదిలో స్వయంగాలేచి తిరుగుతున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31— కాడు ప్రమాదంలో గాయపడిన కేంద్ర మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఎవరి సహాయం లేకుండానే స్వయంగా తమ గదిలో నడువ గలుగుతున్నారని గాంధి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. సుబ్బారావు నేడు తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య ఆరోగ్య విషయంలో డాక్టర్ సుబ్బారావు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నారు.

శ్రీ సంజీవయ్యను గాంధి ఆస్పత్రి నుంచి కర్నూలు ఆస్పత్రికి తరలించాలని కొందరు కర్నూలు కాంగ్రెసువాదులు కోరగా, తన అనుమతిలేనిదే అట్టి ప్రయత్నం జరగడానికి వీలులేదని డాక్టర్ సుబ్బారావు పట్టు బట్టారు.

శ్రీ సంజీవయ్య యోగక్షేమాలు తెలుసుకొనడానికి ప్రతిరోజు అనేకమంది ఆస్పత్రికి వస్తున్నారు.

వార్తలలోనివ్యక్తి

శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి

గోవధ నిషేధం సమస్యపై తాను హామీనుస్తున్న నిరశన వ్రతాన్ని విరమిస్తానని ఒకసారి, లేదని మరొకసారి ప్రకటిస్తూ, చివరికి మొన్న వ్రతవిరమణ చేసిన శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి స్వభావం తెలిసిన వారికి ఆయన పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఆశ్చర్యం కలిగించనక్కరలేదు. ఈ నిరశన వ్రతసందర్భంలో ఆయన కొందరితో తాను వ్రతాన్ని విరమిస్తున్నట్టు చెప్పి, అదే రోజున మరికొందరితో విరమించడం లేదని చెప్పిన సందర్భాలు చాలా వున్నాయి.

1952 జనవరి ఎన్నికలలో శ్రీ నెహ్రూలో అలహాబాద్ నియోజకవర్గం నుంచి లోకసభకు పోటీ చేసినప్పుడు కూడా ఆయన ఇలాంటి ప్రకటనలే చేసేవాడు. ఒక వ్రక్క నెహ్రూతో పోటీ చేస్తూనే తాను మనస్సులో కాంగ్రెసు వాదినేనని, నెహ్రూ అంటే అభిమానమేనని ఆయన చెబుతుండేవాడు. ఒకవేళ తాను గెలిచినా, వెంటనే సభ్యత్వానికి రాజీనామా చేస్తానని, అప్పుడు నెహ్రూ ప్రధానిగానే వుండవచ్చునని కూడా ఆయన అనేవారు!

పెద్ద గడ్డం, సుదీర్ఘమైన కేశాలతో ఈయన ఒక ఋషివలె కనిపిస్తాడు. శ్రీబ్రహ్మచారి 70 సంవత్సరాల క్రితం యు. పి. లోని మథురలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడు. గాంధీజీ సత్యాగ్రహోద్యమం ప్రారంభించిన సమయంలో శ్రీ బ్రహ్మచారి విద్యార్థి దశలోనే వున్నాడు. గాంధీజీ ఉద్యమంలో ఆయన చేరాడు. ఆ తర్వాత బ్రహ్మచారి దున్నను సాంస్కృతిక విద్యాధ్యాసంవైపు మళ్ళింది. ఖుర్జాలోని సంస్కృత కళాశాలలో విద్యాధ్యాసం చేస్తున్నప్పుడే ఆయనకు సాధువులతో పరిచయం కలిగింది.

శ్రీ బ్రహ్మచారి చాలా ఆశ్రమాలు స్థాపించారు. ఆయన అలహాబాద్, బృందావన్, ఢిల్లీ సమీపాలలో ఆశ్రమాలు నెలకొల్పారు. సంస్కృత పండితుడుగా ఆయనకు పేరున్నది. ఆయన బహు గ్రంథకర్త కూడా. అలహాబాద్‌లోను, బృందావన్‌లోను ఆయనకు ముద్రణాలయాలు. ప్రచురణ సంస్థలు వున్నాయి. ఇన్నివున్నా, సాధువులలోను, సంస్కృత పండితులలోను తనకు ప్రత్యేక స్థానం లభించాలని ఆయన తాపత్రయం. కాని, అదే ఇంతవరకు జరుగలేదు.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ చట్టం ఆయనను కాంగ్రెసుకు దూరం చేసింది. దానికితోడు గోవధ నిషేధోద్యమం. ఈ సందర్భంలోనే ఆయన ఆర్. ఎస్. ఎస్.కు, జనసంఘానికి సన్నిహితుడైనాడు.

—టి.

ప్రత్తిపాడు నుంచి ఇండిపెండెంటు ఉపసంహరణ

కాంగ్రెసు అభ్యర్థిని బలపరుస్తూ ప్రకటన

నరసరావుపేట, జనవరి 31— "ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి పొంత కారణాల వల్ల పోటీ నుంచి తప్పుకోవచ్చునని వార్తలను అనుసరించి నేను ఇండిపెండెంటుగా నామినేషన్‌ను దాఖలు చేశాను. కాంగ్రెసు అభ్యర్థి, రంగంల

"రెడ్ గార్డుల చర్యలను సైన్యం అదుపులో వుంచాలి"

చౌ ఎన్-లై రాజీవాదానికి మావో అంగీకారం

టోక్యో, జనవరి 31— చైనా రెడ్‌గార్డుల అత్యాచారాలకు స్వస్తిచెప్పించడానికి రెడ్‌ఆర్మీ చర్యలు తీసుకొనాలని ఆదేశించాలన్న చౌఎన్-లై, చెన్‌ల ఒత్తిడికి మావో ఎట్టకేలకు లొంగిపోయారు.

పీకింగ్ నుంచి ఈ వార్త అందినట్టు జపాన్ పత్రికలు నిన్న ప్రచురించాయి. రెడ్‌గార్డులు వివక్షారాహిత్యంగా అందరి జీవితాలను సోదా చేయడాన్ని, అరెస్టులు జరపడాన్ని, యితర దుడుకుతనపు చర్యలను వెంటనే విరమించాలని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం ఆదేశించినట్టు సైనికసంఘం అతికించిన వాల్ పోస్టర్లు తెలుపుతున్నవి. దీనిని బట్టి చైనా ప్రధాని చౌఎన్-లై, సాంస్కృతిక విప్లవ సంఘం అధ్యక్షుడు లిన్‌పోలో మావోతో జరుపుతున్న చర్చలో రాజీ విజయం సాధించినట్టు విదితమవుతున్నదని ఈ వార్తలు పేర్కొన్నవి. సాంస్కృతిక విప్లవాన్ని ఇకముందు ఎలా నిర్వహించాలన్న విషయమై చౌఎన్-లై రూపొందించిన ప్రస్తుతం మావోతో చర్చలు జరుపుతున్నారని కూడా ఈ వార్తలవల్ల తెలుస్తున్నది.

విదేశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చైనీస్ విద్యార్థులంతా స్వదేశానికి తిరిగి రావాలని చౌఎన్-లై ఆదేశించినట్టు పీకింగ్ లోని జియోలజీ స్కూలు అంటించిన పోస్టర్లు తెలుపుతున్నవి.

ఈ నెల 17 వ తేదీ మావో, పార్టీ కేంద్ర సంఘం తీసుకొన్న నిర్ణయాన్ని పురస్కరించుకొని చౌఎన్-లై ఇలా ఆదేశించినట్టు పోస్టర్లు పేర్కొన్నట్టు పీకింగ్‌లోని మిమోలో విలేకరి తెలిపారు.

కాగా యుగోస్లావియా రివిజనిస్టు విధానానికి వ్యతిరేకంగా గతఆదివారంనాడు పీకింగ్‌లోని యుగోస్లావ్ రాయబార కార్యాలయం ముందు వందలాది రెడ్‌గార్డులు, కార్మికులు ధర్నా జరిపారని కూడా పీకింగ్ నుంచి జపాన్‌కు అందినవార్తలు తెలుపుతున్నవి.

చైనా పౌరవిమానయానం

మాస్కో, జనవరి 31-చైనా పౌరవిమాన యాన శాఖను సైన్యం తన అధీనంలోకితీసుకున్నట్టు "టాస్" నిన్న వెల్లడించింది.

ప్రతీకార చర్యలకు మాస్కో యోచన

పీకింగ్‌లో రష్యా వ్యతిరేక ప్రదర్శనలకు తగ్గ చెప్పించాలని క్రెమ్లిన్ గట్టిగా సూచించడం, చైనా లక్ష్యపెట్టని కారణంగా ఇందుకు ప్రతీకారంగా తగిన చర్యలు గైకొనడానికిగల సాధ్యతలను గురించి సోవియెట్ ప్రభుత్వాధికారులు నిన్న పరిశీలించారు.

మొన్న రాత్రి చైనాకు రష్యా తీవ్రంగా రాసిన చెబుతూ పంపిన పత్రంలో ఈ చర్యనుగురించి ఏమి పేర్కొన్నదీ అధికారికంగా వెల్లడికాలేదు.

తగిన చర్యలను గురించి సోవియెట్ వ్యవసాయశాస్త్ర నిపుణులు పరిశీలిస్తున్నారని సమాచారం అభిజ్ఞవర్గాల వారన్నారు.

పీకింగులోని రష్యా రాయబార కార్యాలయంఎదుట అయిదురోజులపాటు జరిగిన ఆందోళన ప్రదర్శనలవల్ల ఈ ఉభయదేశాలమధ్య సంబంధాలు మరింతగా దెబ్బతిన్నవి.

ఈ ప్రదర్శనలో చైనీయులు రష్యా అగ్రనాయకుల గడ్డి బొమ్మలను కూడా వీథులలో ఊరేగించారు.

రష్యా అగ్రతగా యోచించిన విమ్మటనే చర్యలైనా గైకొనగలదని విశ్వసనీయ వర్గాలవారన్నారు.

ముందుగా రష్యా తనకు జపానుగా చైనాతో సత్సంబంధాలను త్రెంచుకొనజాలేదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేస్తున్నారు. కాని చైనా కవ్వింపు చర్యలు పాగిస్తుంటే, అందువల్ల తాము చర్యలు గైకొనవలసిన పరిస్థితులు రావచ్చునని సోవియెట్ అధికారులు భావిస్తున్నారు.

70 మంది వధ

పీకింగ్, జనవరి 31—సింకియాంగ్ రాష్ట్రంలో గత శుక్రవారం రాత్రి మావో వ్యతిరేక దళాలవారు 70 మందినివధించినట్టు నిన్న ఇక్కడ అంటించిన పోస్టరు తెలుపుతున్నది.

చైనాకు హంగరీ విరసన

బుడాపెస్ట్, జనవరి 31— పీకింగ్‌లోని హంగేరియన్ దౌత్యోద్యోగులపై గత వారంలో దౌర్జన్యం జరిపినందుకు హంగరీ ప్రభుత్వం నిన్న పీకింగ్‌కు తీవ్ర నిరసన తెలిపింది.

యుగోస్లావియా నిరసన

బెల్‌గ్రేడ్, జనవరి 31— పీకింగ్‌లోని యుగోస్లావ్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు, దౌర్జన్యచర్యలు జరిగినందుకు యుగోస్లావ్ విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న ఇక్కడి చైనా దౌత్యప్రతినిధికి నిరసన తెలిపింది.

రష్యా వ్యతిరేక ప్రదర్శనలు

పీకింగ్, జనవరి 31— పీకింగ్‌లోని రష్యా రాయబార కార్యాలయం ముందు నిన్న కూడా చైనావారు రష్యా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

మావో అనుకూలవర్గాలకు చౌ ఎన్-లై హితవు

టోక్యో, జనవరి 31— మావోను వ్యతిరేకించే వారిపై చర్యలు తగ్గించవలసిన చౌఎన్-లై

భారత భూభాగంలో అక్రమ ప్రవేశం

పాకిస్తానీయులపై భారత కాపలాదళం కాల్పులు

కలకత్తా, జనవరి 31— తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోగల లీన్‌బాగ్ వద్ద గత రాత్రి పాకిస్తాన్ జాతీయుల బృందంపై భారత కాపలా దళం కాల్పులు జరిపింది.

దహగాం పాకిస్తాన్ లంక దాదాపు 50 మంది పాకిస్తాన్ జాతీయులు ఈలంకలో ప్రవేశించడానికై భారత భూభాగంలోకి దూరబడినారు. వీరిని తిరిగి పోవలసిందిగా హెచ్చరించిన భారత కాపాలా బృందంపై ఎదురు తిరిగి కర్రలు, ఇతర ఆయుధాలతో దాడికి ఉపక్రమించారు. దానిపై స్వయం రక్షణార్థం కాపలా బృందంవారు ఎనిమిదిరౌండ్లు కాల్పారు. కొన్ని ఆయుధాలను, తమ వస్తువులను వారవేసి పాకిస్తానీలు తమ భూభాగంలోకి పారిపోయారు.

ఎంతమంది గాయపడింది. లేక మరణించింది తెలియరాలేదు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ చైర్మన్ శ్రీ బి. పి. పటేల్ జనవరి 30 వ తేదీన మాట్లాడుతూ గోహత్యపై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తే చర్మాల ఎగుమతులు దెబ్బ తినగలవని సూచించినట్టు మద్రాసు వార్త.

ఇండియాకు సోవియెట్ గోధుమలు

రష్యన్ రేవునుంచి మరొక నౌక పయనం

న్యూఢిల్లీ, జనవరి 31 — ఇండియాకు సోవియెట్ యూనియన్ కానుకగా ఇచ్చిన గోధుమను తీసుకొని రెండవ సోవియెట్ నౌక నొవొరోస్సిస్క్ రేవునుంచి బయలుదేరినట్టు టాస్ వార్తాసంస్థ తెలియచేసింది.

ఈ నౌక 17 వేల టన్నుల గోధుమను తీసుకొని వస్తున్నది. 12వేల టన్నుల ఆహార ధాన్యాలనుతీసుకొని మొదటి నౌక పదిరోజుల క్రితం ఈ రేవునుంచి బయలుదేరింది.

మొహమ్మద్ బుర్హాన్ హత్య కేసు

ముగ్గురి అరెస్టు

["ఆంధ్రజ్యోతి" ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 31—మొహమ్మద్ బుర్హాన్‌ను హత్య చేశారన్న ఆరోపణపై మలక్ పేటకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

ఈ హత్యకు కారణం అపార్థాలని తెలుస్తున్నది.

లోకసభలో కాంగ్రెసు పార్టీకి స్వల్ప మెజారిటీ రావచ్చునట

స్వతంత్ర పార్టీ కార్యదర్శి మసానీ అంచనా

మద్రాసు, జనవరి 31— లోకసభలో కాంగ్రెసుకు మెజారిటీ రాకుండాపోయే అవకాశాలున్నవని, లేదా బహుస్వల్పంగా మెజారిటీ రావచ్చునని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో పేర్కొన్నారు.

ప్రజలు వేసే ఓట్ల దృష్ట్యా చూస్తే పార్లమెంటరీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఓడిపోవడం ఖాయమని, ప్రతి అయిదుగురిలోను కనీసం ముగ్గురు కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటుచేయగలరని ఆయన అన్నారు.

అయితే అశాస్త్రీయమైన ప్రస్తుత ఎన్నికల విధానం వల్ల లోకసభలో కాంగ్రెసుకు తప్పకుండా మెజారిటీ రావచ్చునన్నారు.

ఓటర్లు నిరాకరించిన తర్వాత కాంగ్రెసు తప్పకుండా మెజారిటీని సంపాదిస్తే దానివల్ల మన ప్రజాస్వామ్యానికి కొత్త సవాల్ ఏర్పడగలదని మసానీ అన్నారు.

ఇప్పటి ఆర్థిక విధానాలలో ఇంకా కాంగ్రెసుపార్టీయే అధికారంలో వుంటే దేశంలో మరింతగా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడడం, ధరలు పెరగడం, ఆర్థిక సంక్షోభం సంభవించడం జరగగలవన్నారు.

ఆ పరిస్థితులలో ప్రజలు అయిదేళ్ళపాటు ఈ అక్రమ పాలనను సహించజాలరని, కనక ప్రజా స్వామ్యానికే ముప్పు రావచ్చునని, నియంతృత్వం ఏర్పడవచ్చునని అన్నారు.

లోకసభలో కాంగ్రెసుపార్టికి మెజారిటీ రాకుండా చేయడమే ఈ ప్రయత్నాన్ని నివారించడానికి మార్గమని మసానీ అన్నారు.

కేంద్రంలోను, పెద్ద రాష్ట్రాలలోను కూడా మిశ్రమ ప్రభుత్వం ఏర్పడే అధ్యాయం ప్రారంభం కావచ్చునని ఆయన వివరిస్తూ, మైనారిటీ ప్రభుత్వం గుత్తాధికారాన్ని చెలాయించడంకంటె అది ఉత్తమమన్నారు.

మిశ్రమ ప్రభుత్వాలు సుస్థిరంగా వుండవని తీర్మానించుకోనవసరం లేదని ఆయన చెబుతూ జర్మనీ, ఇటలీ, స్కాండినేవియన్ దేశాలలో జయప్రదంగా మిశ్రమ ప్రభుత్వాలు పనిచేసిన దన్నారు.

ఇండియా పరిస్థితులకు ప్రజల దృష్టి లేని ఏక పార్టీ ప్రభుత్వం పనికిరాదని విస్తృత ప్రాతిపదికపై ఏర్పాటైన మిశ్రమ ప్రభుత్వమే సరిపడగలదని ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీకి, కమ్యూనిస్టులకు మధ్య ఎన్నికల ఒప్పందం వున్నదన్న వాదాన్ని మసానీ నిరాకరిస్తూ ఈవిషయమై కామరాజ్ చేసిన ప్రకటన సరికాదన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని దింపివేయడం కమ్యూనిస్టు పార్టీని త్రోసిపుచ్చడం కూడా స్వతంత్రపార్టీ విధానమన్నారు.

కమ్యూనిజం వ్యాప్తికి కాంగ్రెసు పార్టీ, కామరాజ్ దోహదం చేస్తున్నట్టు మసానీ చెప్పాడు.

ఎన్నికల సభలలో అల్లర్లు,దౌర్జన్యాలు జరగడాన్ని మసానీ నిరసించారు.

కాశ్మీరులో ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినందుకు ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

ఎన్నికలకు మూడు మాసాలముందు అధికారపార్టీ దిగిపోవాలని, ఆ సమయంలో ఆ వదర్తృప్రభుత్వం వుండాలని రాజాజీ చేసిన సూచననుతాం సంఘటనలు బలపరుస్తున్నవని మసానీ చెప్పారు.

శ్రీ కామరాజ్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఇరవై ఏళ్ళ పరిపాలనలో అనేక అభివృద్ధికార్యక్రమాలను కొనసాగించిందని, దేశంలో బీదరికం నిర్మూలించడానికి కాంగ్రెసు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, దేశ ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తే దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి సాధ్యపడగలదని ఆయన పేర్కొన్నారు.

దేశంలోని వనరులను అభివృద్ధి చేస్తే తిండి, బట్ట సమస్య తొలగి పోగలదని అన్నారు.

కాంగ్రెస్ అభివృద్ధి పథకాల కోసం అన్వేషిస్తే, ప్రతి పక్షాలు అభివృద్ధి నిరోధక పథకాలను అన్వేషిస్తాయని, సమ్మెలు, అరాజక కృత్యాలను ప్రోత్సహిస్తాయని ఆయన తెలియ చేశారు.

అరాజకచర్యలను అరికట్టేందుకు దేశంలో పటిష్టమైన ప్రభుత్వం కేంద్రం నెలకొల్పాలని, అట్టి ప్రభుత్వాన్ని నెలకొల్పేశక్తి కాంగ్రెసుకు తప్ప మరేయితర పార్టీలకు లేదని శ్రీ కామరాజ్ అన్నారు.

దేశంలో ఏ పార్టీకి ప్రణాళికాబద్ధమైన కార్యక్రమంలేదని, కాంగ్రెస్‌పార్టీని ఓడించడానికి పార్టీ అళయాలను విస్మరించి ఐక్యంగా పనిచేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

స్వతంత్రపార్టీ విషయం ప్రస్తావించి ఆ పార్టీ అరాజకాన్ని ప్రోత్సహించి దేశాన్ని దోచుకొనుటకు ప్రయత్నిస్తుందని, చైనా కమ్యూనిస్టులకు ఎన్నికలలో ఓట్లు ఇచ్చి గెలిపిస్తే ఇటీవల చైనాలో జరుగుతున్న హింసాకాండ మనదేశంలో కూడా కొనసాగించగలరని శ్రీ కామరాజ్ స్పష్టీకరించారు.

దేశంలోని అవినీతి విషయం ప్రస్తావించి ప్రజల అవసరాల కోసం ప్రభుత్వోద్యోగులను లంచాలిచ్చి ఆ అవినీతిని ప్రభుత్వానికి అంటగట్టడం న్యాయం కాదని అన్నాడు.

సర్దార్ శ్రీ మరువిళ్ళ చిట్టి తమ సహచరుడేనని ఆయనకు, డాక్టర్ చలపతిరావుకి ప్రజలు ఓట్లు ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ చిట్టితో పోటీ చేస్తున్న అభ్యర్థి అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందినవారని, అట్టివారిని గెలిపిస్తే ఇప్పుడు చైనాలో వచ్చిన దుర్గతే మనకూ పట్టగలదని పేర్కొన్నారు.

స్వతంత్రులుగా పోటీచేస్తున్న అభ్యర్థులను తాడూ, బొంగరంలేని వారగా ఆయన అభివర్ణించారు. జనసంఘానికి ఉత్తర రాష్ట్రాలలో కొంత బలంవున్నదని,మన ప్రాంతంలో ఆ పార్టీ నామ మాత్రంగా వున్నదని పేర్కొన్నారు.

దేశంలో విభిన్నమైన పార్టీ లున్నవారికి ఆశయాలు లేవని, పంచకూళ్ళ కషాయమని, అతివాదులకు చైనా మితవాదులకు రష్యా, స్వతంత్ర పార్టీకి అమెరికా దేశాలవల్ల సానుభూతి కలదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దేశంలో ఆర్థిక స్తోమత చేకూర్చుటకు ప్రయత్నిస్తోందని, ఓటును సద్వినియోగపరచాలని, దేశం మంచి చెడులను ఆలోచించి, నియంతృత్వాన్ని తీసుకురాకుండా వుండేందుకు ప్రయత్నించాలని ఆయన కోరారు.

శ్రీ కామరాజ్ ఉపన్యాసాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ కె. యల్. రావు సతీమణి శ్రీమతి వరలక్ష్మమ్మ తమిళం నుంచి తెలుగుకు అనువదించారు.

గన్నవరం సభ

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ కె. కామరాజ్ నివాసాశ్రయం నుంచి నరసరి గన్నవరంలో ఏర్పాటు చేసిన సభకు వెళ్ళారు.

గన్నవరం హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన పెద్ద సభలో ఆయన ప్రసంగిస్తూ ప్రతిపక్షంకు ఉమ్మడి సిద్ధాంత ప్రాతిపదిక లేదని అన్నారు.

కలగూరగంపగా వున్న ప్రతిపక్షాలు ప్రత్యామ్నాయ కార్యక్రమం లేకుండా దేశం సుస్థిరతకు దోహదం చేయలేవని అన్నారు.

గన్నవరం నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెలివెల్లసీతారామయ్యకు అఖండ విజయం చేకూర్చ వలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

దేశ అభివృద్ధికి అవరోధం

బండ్ల ద్వారా ప్రతిపక్షాలు కల్గిస్తున్నాయని శ్రీ చవాన్ విమర్శ

బోధ్‌పూర్ జనవరి 31— అభివృద్ధి పథంలో ఉన్న దేశ ప్రగతిని నిరోధించడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ విమర్శించారు.

బికనేర్, పాలీ, బోర్‌పూర్‌లలో నిన్న శ్రీ చవాన్ ఎన్నికల సమావేశాలలో ప్రసంగించారు. గత ఇదువరి సంవత్సరాల నుంచి కాంగ్రెసు దేశాన్ని అభివృద్ధిపరచడానికి పెద్ద పెద్ద చర్యలు తీసుకున్నదని ప్రతిపక్షాలు బంద్ ఉద్యమాలతో అభివృద్ధి ద్వారాలను మూసివేయ ప్రయత్నిస్తున్నాయని, వారి ప్రవర్తన గోడసీయంగా ఉన్నదని శ్రీ చవాన్ అన్నారు.

దక్షిణాఫ్రికాలో జాతివివక్షత

వివిధరంగాలపై వేస్తున్న ప్రభావంపై యునెస్కో నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 31— దక్షిణాఫ్రికాలో జాతివివక్షత విద్య, సైన్సు, సంస్కృతి, విజ్ఞానంపై వేస్తున్న ప్రభావం గురించి యునెస్కో అందచేసిన నివేదికప్రకారం దక్షిణాఫ్రికాలో జాతివివక్షత ధర్మణలకు, వర్గరలహాలకు దారితీస్తున్నదని స్పష్టమవుతున్నది.

నేటి ప్రపంచానికి అవాంఛనీయం కాని జాతి వివక్షతను అనుసరించడంవల్ల దక్షిణాఫ్రికాలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఈనివేదిక సూచిస్తున్నది.

విద్య, సైన్సు, సంస్కృతి, విజ్ఞానవిషయాలలో వర్ణవివక్షతను పాటించడం ఐక్యరాజ్యసమితి నియమావళికి, యునెస్కో నిబంధనలకు, ప్రపంచ మానవహక్కుల సూత్రాలకు అంతర్జాతీయ సంప్రదాయాలకు విరుద్ధమని ఈ నివేదిక పేర్కొంటున్నది.

దక్షిణాఫ్రికాలో జాతి,వర్ణం ప్రాతిపదికపై ప్రజలు వేర్వేరుగా అభివృద్ధినిసాధిస్తున్నారనడం ఏవిధంగాచూచినా సమానత్వానికివిరుద్ధం కాదని ఈ నివేదిక స్పష్టంచేస్తున్నది.

ఈ జాతి వివక్షత వల్ల విద్యా విధానపు అన్ని స్థాయిలలో ఆఫ్రికన్‌లను అతిహీనులుగా చూచడం జరుగుతున్నది.

ప్రత్యేక పన్నులద్వారా ఆఫ్రికన్‌లు తమ విద్యా సంస్థల నిర్వహణ వ్యయాన్ని తామే భరించేలా చేయడం జరుగుతున్నది. ఈపాఠశాలలలో బోధించే విద్యాంశాలను కూడా పరిమితం చేయడం జరుగుతున్నది. పైగా ఈ సంస్థలలో అసమర్థులు, సరిగా శిక్షణ పొందని ఉపాధ్యాయులు వేయబడుతుంటారు. ఈ విధంగా సమాజంలో ఆఫ్రికన్ ఆసియా జాతీయులు ద్వితీయశ్రేణిని వహించవలసిందా చేయడం జరుగుతున్నది.

పాఠశాలలకువెళ్ళే ఆఫ్రికన్ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా పాఠశాలల్లో వసతిసౌకర్యాలను తగినంతగా పెంచలేదు. వాస్తవంలో జాతీయఆదాయంనుంచి ఆఫ్రికన్ పాఠశాలలపై చేస్తున్నవ్యయం ఒకయేటికొకయేటి తగ్గుతున్నది.

దేశంలో రాబీ పంట రాలుబడి

గత సంవత్సరంకంటె బాగా దెబ్బతిన్నట్టు వార్త

న్యూఢిల్లీ, జనవరి 31— దేశంలో అనేక ప్రాంతాలలో ముఖ్యంగా ఉత్తర రాష్ట్రాలలో అనావృష్టి పరిస్థితి కొనసాగుతున్నందువల్ల ఈ సంవత్సరం కూడా రాబీపంట దెబ్బతింటున్నది.

వివిధ రాష్ట్రాల నుంచి అందిన వార్తల ప్రకారం రాబీ పంట ఇప్పటికే దెబ్బతినడం వల్ల బీహార్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో ఆహారోత్పత్తి గత సంవత్సరం కనిష్ఠ స్థాయికికూడా తగ్గిపోయేటట్టు కనిపిస్తున్నది.

గత సంవత్సరంకంటె ఉత్పత్తి అధికంగా లభించగలదని ఊహించిన మధ్యప్రదేశ్, ఒరిస్సాలవంటి రాష్ట్రాలలో కూడా ఆశించిన లక్ష్యంకంటె చాలా తక్కువ ఉత్పత్తి లభించగలదని పరిశీలనలు విస్తున్నాయి.

ఏ జంట్లు కావలెను

కాశ్మీరి టూత్ పుడర్ ఫినిష్ అమ్ముటకు ఏజంట్లు కావలెను. మంచి ఆదాయం, బహుమతులు అదనం. ఉచిత కాంపిల్స్‌కు వ్రాయండి.

KASHMIR BEAUTY HOUSE, P. B. 83, Jullundur City - 49

గడియారం రు. 6/-లు మాత్రమే

మా చెయిన్ సిస్టమ్ స్కీమ్ క్రింద, 15 జువెల్స్, అయిదు సంవత్సరాలు గ్యారంటీ గల రిస్ట్ వాచ్‌ను మీరు రు. 6/- లకే పొందవచ్చు. పోస్టేజి రు. 1-25 పై. అదనం.

మా హనీమూన్ సెంటు ప్రచారానికి ఈ స్కీము ప్రారంభింపబడినది. నచ్చిన ఎడల సొమ్ము వాపసు చేయబడుతుంది.

London Trading Agency, Watch Suppliers (A. J. V.) P. B. No 88, Jullundur City.

యు. పి. ఎన్నికల రంగంలో మహిళలు

60 మంది మాత్రమే పోటీచేస్తున్న పరిస్థితి

లక్నో, జనవరి 31—ఉత్తరప్రదేశ్ ఓటరలో స్త్రీలు దాదాపు సగంవున్నా 424 శాసన సభ స్థానాలకుగాని ఈ రాష్ట్రం నుంచి లోకసభకు గల 85 సీటులకుగాని పోటీచేస్తున్న 3518 అభ్యర్థులలో వారి సంఖ్య తక్కువగానే వున్నది.

యు. పి. లో అసెంబ్లీ, లోకసభ స్థానాలకు 60 మంది మహిళలు పోటీచేస్తున్నారు. వీరిలో 30 మంది కాంగ్రెస్ టికెట్లపై నిలబడుతున్నవారే. 1962 ఎన్నికలలో మొత్తం 68 మంది మహిళలు పోటీ చేశారు. వారిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినులు 65 మంది. పూర్వ ఎన్నికలలో లోకసభకు యూ రాష్ట్రం నుంచి 16 మంది మహిళలు పోటీచేయగా ఇప్పుడు 14 మంది మాత్రమే నిలబడుతున్నారు. కాంగ్రెస్ టికెట్‌పై నిలబడుతున్నవారిలో మంది మహిళలో శ్రీమతులుఇందిరాగాంధి, విజయలక్ష్మిపండిట్, సుభద్రాజోషి, డాక్టర్ సుశీలాసయ్యర్, సుచేత కృపలానీ ఉన్నారు

శ్రీమతి గాంధిలో ఎం.పి. విషన్ చంద్ సేఠ్ పోటీచేస్తున్నారు. ఆయనను జనసంఘం బలపరుస్తున్నది. శ్రీమతి కృపలాని గోండా నియోజకవర్గంలో ముక్కోణపు పోటీని ఎదుర్కొంటున్నది.

బలరామ్‌పూర్ నియోజకవర్గంలో శ్రీమతి సుభద్రా జోషితో జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్. స్వతంత్ర అభ్యర్థి ఖుర్షీద్ హసన్ పోటీ చేస్తున్నారు. శ్రీమతి జోషివాజ్‌పాయ్ కూడా ప్రస్తుతం ఎం. పి. లే. కైసార్‌గంజ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థిని రాణి బసంత్ కుమారి ఎం.పి. ఇద్దరు ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నది.

జనసంఘం అభ్యర్థిని శ్రీమతి హిరోరాణి సేట్ అవలోకింగ్ (కాంగ్రెసు)తో పోటీ పడుతున్నది.

యు. పి. శాసనసభకు 44 మంది మహిళలు పోటీ చేస్తున్నారు. వీరిలో 20 మంది కాంగ్రెసు, 11 మంది ఇండిపెండెంట్లు, ఆరుగురు సంయుక్త సోషలిస్టులు, ముగ్గురు స్వతంత్రపార్టీ, జనసంఘం, పి. ఎస్. పి. తరపున ఇద్దరేసి నిలబడుతున్నారు.

1962 లో శాసనసభకు 54 మంది మహిళలు పోటీ చేశారు.

"ప్రతిపక్షాలు కంటున్నవి పగటికలలు మాత్రమే"

కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసుకు మెజారిటీ లభిస్తుందని మురార్జీ అంచనా

న్యూఢిల్లీ, జనవరి 31— ఈ జరగనున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్లమెంటులోను, రాష్ట్ర శాసన సభలలో అధికభాగం తగినంత మెజారిటీని సంపాదించగలదన్న విశ్వాసాన్ని శ్రీ మురార్జీదేశాయ్ వ్యక్తం చేశారు.

శ్రీ మురార్జీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో నెల రోజులు పర్యటించారు.

ఇచ్చట కొద్దిసేపు అగినప్పుడు పత్రికా ప్రతినిధులు వారిని కలుసుకోగా గుజరాత్‌లో కాంగ్రెసు ఓడిపోతుందని ప్రతిపక్షాలు గెలుస్తాయని తలంచడం కేవలం పగటికల కాగలదన్నారు.

వచ్చే ఎన్నికల ఫలితాలు, పగటికలలు కనవడంవల్ల లభించే ఆనందం క్షణికమైనదని ప్రతిపక్షాలకు అవగతం చేయగలవని ఆయన అన్నారు.

ఎన్నికలలో జయలుదేరుతున్న అల్లర్లు హింసాకాండలు, ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, బంగారు కంట్రోలు నిబంధనలు, నిర్బంధ డిపాజిట్ పథకం వల్ల ప్రజానీకంలో ఏర్పడిన అభిప్రాయంపై పత్రికా ప్రతినిధులు ప్రశ్నలు వేసి శ్రీ దేశాయ్ నుంచి సమాధానాలను రాబట్టారు.

కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల సభలలో పెచ్చు పెరుగుతున్న అల్లర్లపై శ్రీ మురార్జీదేశాయ్ ఆందోళనను వ్యక్తం చేశారు. కొన్ని ప్రతిపక్షాల అనుయాయులు ఈ అల్లర్లు హింసాకాండలకు కారకులని, వీనివల్ల కాంగ్రెస్ విజయావకాశాలు దెబ్బతినవని, పైపెచ్చు అధికార పక్షం తన పరిస్థితిని మెరుగుపరచుకొనడానికి ఇవితోడ్పడుతాయని దేశాయ్ అభిప్రాయపడ్డారు.

బంగారం కంట్రోలు, నిర్బంధ డిపాజిట్ పథకాల గురించి ప్రస్తావిస్తూ, వీటిని ప్రధాని, మంత్రిమండలి అనుమతితోనే అమలుపరచామని,రాష్ట్రాలఆర్థికమంత్రులు కూడా ఏకగ్రీవ అమోదాన్ని తెలిపారని ఆయన అన్నారు.

ఇవి రెండు ప్రజాప్రయోజనాలు అరికట్టేయుండినవని. వీని నిబంధనలు సడలించడంవల్ల దేశ ఆర్థిక పరిస్థితికినష్టం కలిగిందని, పారిశ్రామికంగా వెనుకబడి అహార కొరత కలిగినధాన్యరంగ ఆర్థిక సమస్యలకు రూపాయి విలువ తగ్గింపు పరిష్కారాన్ని సాధించలేదని తాము తలుస్తున్నామని శ్రీ దేశాయ్ వివరించారు.

కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి పోటీ చేస్తానని ఈ మధ్య శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటనను మురార్జీదేశాయ్ దృష్టికి తెస్తూ మీరుకూడా పోటీ చేయదలుస్తున్నారా?" అని ఒక విలేకరి అడుగగా ఇంకా తాను ఆ విషయమై ఆలోచించలేదని ప్రస్తుతానికి పార్టీ కొరకై ప్రచారం చేయడమే ముఖ్యమని ఎన్నికలు ముగిసిన తర్వాత నాయకత్వాన్ని గురించి ఆలోచించాలని, ఈ విషయమై ప్రకటనలు చేయడంలో తాను పోటీ పడదలవడంలేదని అన్నారు.

ప్రశ్న: కాంగ్రెసు పార్టీ నాయకత్వానికి పోటీ చేయుటకు మీరు ఏ పరిస్థితులలో నిర్ణయిస్తారు? మీకు పదవిపట్ల వ్యామోహం లేదని అన్నారుకదా? ఈ పోటీకి మూడవ అభ్యర్థి కూడా తయారయే పక్షంలో మీ వైఖరి ఎలా వుంటుంది.

సమాధానం: మూడవ వ్యక్తి పోటీ చేయదలవడంవల్ల నా నిర్ణయంలో మార్పు రాలేదు. నా కర్తవ్యంనుంచి నేను తప్పుకోను. అవసరమైతే నాయకత్వం పోటీకి వెనుదీయబోను - ప్రభుత్వ ఉద్యోగంనుంచి వైదొలగిన తర్వాత గత 36 సంవత్సరాల నుంచి రాజకీయాలలో వున్నాను. ఏదైనా పదవిని నిర్వహించవలసి వస్తే వెనక్కు తగ్గను. పదవులపై వ్యామోహం లేదుకూడా. ప్రజాసేవ నా ప్రధాన ధ్యేయం. అందుకొరకే రాజకీయాలలో వున్నాను.

సంతోష ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు

ఆకాశవాణి ప్రత్యక్ష వ్యాఖ్యానం

విజయవాడ, జనవరి 31— సంతోష్ ట్రోఫీపై హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ పోటీలపై ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఇంగ్లీషులో ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారంచేస్తున్నది. ఈవ్యాఖ్యానాన్ని విజయవాడ కేంద్రం వినిపిస్తున్నది.

"సుకర్ణోను అధ్యక్షపదవినుంచి దింపివేయాలి"

ఇండొనీసియా విద్యార్థుల విజ్ఞప్తి

జకార్తా, జనవరి 31— సుకర్ణోను అధ్యక్షపదవి నుంచి దింపివేసి 1163లో జరిగిన కమ్యూనిస్టుల కుట్రలోఆయనపాత్రనుగురించి న్యాయవిచారణ జరిపించాలని పీపుల్సుకాంగ్రెసునుపార్లమెంటు కోరాలని వందలాది ఇండొనీసియా విద్యార్థులు నిన్న విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిలో వారొక వినతి పత్రాన్ని పార్లమెంటు నాయకులకు అంద చేశారు.

ఇండొనీసియా సర్వ సైన్యాధ్యక్ష పదవి నుంచి సుకర్ణోను బర్తరఫ్ చేయాలని కూడా విద్యార్థులు కోరారు.

ఆదం మాలిక్ ప్రకటన

పదవినుంచి దిగిపోవా

వనస్పతి ధర హెచ్చింపు

కేంద్రఆహార శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 30— వనస్పతి ధరలను ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి పెంచుతూ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటనచేసింది.

వేరుశనగ నూనె ధరలు టన్నుకు అయిదు వందరూపాయల చొప్పున పెరిగిన దృష్ట్యా ఈ ధరలు పెంచడం "అనివార్యమైనదని" మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

సోయా చిక్కుళ్ళ నూనె, తదితర చౌక ధరలకు లభించే నూనెలను విరివుల చేయడం ద్వారా వనస్పతి ధరలకు సాధ్యమైనంత తక్కువగా పెంచడం జరిగినదని మంత్రిత్వ శాఖ ఈ ప్రకటనలో పేర్కొన్నది.

తంజావూరు జిల్లా తిరువరూరులో అధునిక పద్ధతులలో స్థాపించిన రైస్ మిల్లును ఫిబ్రవరి నెల్గవ తేదీన ప్రారంభోత్సవం జరుగనున్నట్టు మద్రాసు వార్త.

కుక్కను ఉసికొల్పిన దంపతుల అరెస్టు

కలకత్తా, జనవరి 31-దక్షిణ కలకత్తాలోని ఒక ఇంటి యజమానికి, ఆ యన భార్యకు నిన్న శ్రీకృష్ణ జన్మస్థానం ప్రాప్తించింది. వారు తమ ఇంటి గోడమీద ఎలెక్షన్ పోస్టర్‌ను అంటిస్తున్నఒక కుర్రవానిపైకి కిరవు అల్సేషియన్ కుక్కను ఉసికొల్పారట.

పాపం దారినపోతున్నవారు కుక్కబాధ నుంచి ఆ బాలుని కాపాడారు. అతడు ఇప్పుడు కుక్కకాటుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఢిల్లీ నుంచి బెనారస్, ఆగ్రాలకు విమాన సర్వీసు

లక్నో, జనవరి 31—ఢిల్లీ నుంచి బనారస్, ఆగ్రాలకు విమానయానాన్ని ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ నిర్వహించనున్నది.

వైమానిక దళం నుంచి రెండు వైకౌంట్ విమానాలను త్వరలో సంపాదించనున్నామని, అప్పుడు ఈ విమానయానం సాధ్యం కాగలదని కార్పొరేషన్ ప్రతినిధి చెప్పాడు.

"ఎన్నికల సభలలో అల్లర్లు ప్రజాస్వామ్యానికి హానికరం"

ఢిల్లీలో మహాత్ముని సంస్మరణసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 30—

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల ఎన్నికల సభలలో జరుగుతున్న గలభాలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ భవితవ్యానికే ప్రమాదకరంగా పరిణమించినవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు హెచ్చరించారు.

నాలుగు సంవత్సరాల కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించడానికి నిర్దిష్టమైన పథకాన్ని రూపొందించవలసిందిగా ప్లానింగ్ కమిషన్‌కు, ఆహారవ్యవసాయ మంత్రిత్వ శాఖకు ఆదేశాలు జారీచేసినట్టు కూడా ఆమె వెల్లడించారు.

మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా రామలీలా మైదానంలో ఏర్పాటైన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, సభలలో గలభాలు జరగడం సర్వసామాన్యమై పోతున్నదని, ఆ కోరణాలు సహించడానికి వీలుకానంతగా ఉద్రుతమౌతున్నాయని ఆమె పేర్కొన్నారు.

మహాత్మాగాంధి చూపినసత్యం, అహింస, స్వదేశీ ఉత్పత్తులపై ఆధారపడడం మున్నగు మార్గాలను దేశం ఇంకా అనుసరించవలసిన అవశ్యకత ఎంతైనా కలదని అన్నారు.

కడచిన సంవత్సరంలో ఇండియా అనేక క్లిష్టపరిస్థితులను ఎదుర్కొన్నదని, రానున్న కొద్ది మాసాలుకూడా గడ్డుగా వుండగలవని, అయితే దేశంలోని ప్రజలందరూ నైతికంగా ఉన్నతులని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ఆహారం కొరత, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన ప్రాంతాలలోని ప్రజలుకూడా నైతికంగా ఔన్నత్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.

వ్యవసాయోత్పత్తులను పెంచడానికి తక్షణమే ఒక ప్రణాళికను రూపొందించవలసిందిగా ప్లానింగు కమిషన్‌ను తాను కోరినట్టు తెలియచేశారు.

ప్రజలు, ప్రభుత్వం పరస్పర సహకారంతో, సమైక్యంగా కృషిచేసి నాలుగు సంవత్సరాల కాలంలో దేశాన్ని ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించాలన్నఅభిప్రాయాన్ని ప్రధానమన్త్రి వ్యక్తం చేశారు.

ధైర్యవంతులగు ప్రజలు కష్టాలలోకూడా కడు ఆత్మస్థైర్యంతో మెలగుతారని, ప్రజలు తమలో తమపు విశ్వాసం, ధైర్య స్థయిర్యాలను కోల్పోయినపక్షంలో మాత్రమే కష్టాలు సహింపరానివిగా వుంటాయని అన్నారు. క్షామానికి గురిఅయిన ప్రాంతాల ప్రజలు కడు ధైర్యస్థయిర్యాలతో మెలగుతున్నారని, ఇండియా అనతి కాలంలోనే ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధింపగలదన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

జనవరి 30 వ తేదీ అనగానే మనకు మహాత్మా గాంధి వర్ధంతి, దేశంకోసం త్యాగాలుచేసిన నిస్వార్థజీవులు జ్ఞప్తికి వస్తారని అన్నారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు ఈ సమావేశాన్ని నిర్వహించింది.

అమెరికాకు విగ్గుల ఎగుమతి

రానున్న ఏడేళ్ళలో రు. 17 కోట్ల విలువ మేరకు జరగనున్నట్టు శ్రీ పటేల్ వెల్లడి

మద్రాసు, జనవరి 30 — ఏడు సంవత్సరాల కాలంలో 17 కోట్ల రూపాయల విలువగల విగ్గులను అమెరికాకు ఎగుమతి చేయడానికి సంబంధించిన ఒక ఒప్పందంపై ప్రభుత్వ వాణిజ్య సంస్థ సంతకాలు చేసినట్టు ఆ సంస్థ చైర్మన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ ఒప్పందం క్రింద మొదటి ఏడాది కోటి రూపాయలు, రెండవ ఏడాది రెండు కోట్లు, మూడవ ఏడాది మూడుకోట్ల రూపాయల విదేశ మారక ద్రవ్యం లభించగలదు.

మానవ కేశాలతో చేతితో తయారుచేసిన ఈ విగ్గుధర అమెరికాలో 30 డాలర్లనుంచి 160 డాలర్ల వరకు వుంటుంది.

విదేశ వాణిజ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వ వాణిజ్యసంస్థ తలపెట్టిన పెక్కు కార్యక్రమాలలో విగ్గు పరిశ్రమను అభివృద్ధి చేయడం ఒకటని శ్రీ పటేల్ చెప్పారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ 1966-67ఆర్థిక సంవత్సరంలో 33 కోట్ల రూపాయల పేరుపు ఎగుమతులను పెంచడానికి ఒక కార్యక్రమాన్ని చేపట్టగలదని శ్రీ పటేల్ చెప్పారు.

"కాబోయ్" పాదరక్షలను ఎగుమతిచేసే విషయమై ప్రభుత్వ వాణిజ్య సంస్థ రెండు అమెరికన్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొన్నట్టు ఆయన తెలియచేశారు. 1967 మార్చితో అంతం కాగల సంవత్సరానికి ఈ ఒప్పందం విలువ 330 లక్షల రూపాయలని ఆయన అన్నారు.

జపాన్ జనరల్ ఎన్నికల ఫలితాలు

ప్రధాని సాటో పక్షానికి అధిక స్థానాలు

టోక్యో, జనవరి 30—జపాన్ జనరల్ ఎన్నికలలో ఇప్పటికి తెలిసిన ఫలితాలనుబట్టి పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షమైన సోషలిస్టు పార్టీ కంటె ప్రధాని ఇసాకు సాటో నాయకత్వానగల లిబరల్ - డెమొక్రాటిక్ పార్టీకే అధిక స్థానాలు లభించాయి. వోట్ల లెక్కింపు ఇంకా కొనసాగుతున్నది.

స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12-30 గంటలకు మొత్తం 373 స్థానాల ఫలితాలు ప్రకటితమైనాయి. అందులో లిబరల్-డెమొక్రాటిక్ పార్టీకి 256 స్థానాలు, జపాన్ సోషలిస్టు పార్టీకి 117 స్థానాలు లభించాయి.

ఎన్నికైన ప్రముఖులలో ప్రధాని ఇసాకు సాటో, ఆయన సోదరుడు, మాజీ ప్రధాని శ్రీ నొబుసూకేకిషీ, మాజీ ప్రధాని శ్రీ ఇట్సు సాబు రొషిన, మాజీ ఆర్థిక మంత్రి, జపాన్ బ్యాంకి గవర్నర్ శ్రీ హిసాటో ఇషిదుండా వున్నారు. వీరందరు లిబరల్ డెమొక్రాట్లు.

ఆత్మహత్యకు లియు సతీమణి విఫలయత్నం

పీకింగ్‌లో రెడ్‌గార్డ్సు వెల్లడి

సోఫియా, జనవరి 30 — చైనా అధ్యక్షుడు లియుషావ్‌చీ భార్య శ్రీమతి వాంగ్ క్యాంగుపు ఆత్మహత్యపు విఫలయత్నం చేసినట్టు పీకింగ్‌లోని రెడ్‌గార్డ్సు పోస్టర్స్ తెలియజేసినవని బల్గేరియన్ వార్తాసంస్థ ఒకటి పేర్కొన్నది.

ఆత్మహత్య చేసుకొనడానికి శ్రీమతి వాంగ్‌క్యాంగుపు విఫల యత్నం చేసినదని ఈ సందర్భంలో అదే రెండు కాళ్ళు విరిగిపోయినవని పీకింగ్‌లోని సెకండరీ స్కూల్ రెడ్‌గార్డ్సు సంతకంచేసిన పోస్టరులో పేర్కొన్నారు.

షాంఘై మేయర్ సావోటి సియూహూడా పొత్తికడుపులో కత్తితో పొడుచుకొనడం ద్వారా ఆత్మహత్యపు విఫలయత్నం చేసినట్టు మరొక పోస్టరు పేర్కొన్నది.

"దేశంలో అశాంతి ఐక్యతకు విఘాతం"

హైదరాబాద్‌లో శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ వివరణ

హైదరాబాద్, జనవరి 31—"నేడు భారత దేశం అశాంతికి అలయమై వుంది. దేశంలోని ఏ ప్రాంతాన్ని చూచినా ఏదో ఒక రూపంలో అశాంతియుతమయిన అల్లకల్లోలాలు వున్నాయి. అశాంతి అలవాటుయిన మన దేశం, ఇతర దేశాలకు మార్గదర్శకమయిన మనదేశం నిరాహార దీక్షలతో, సమ్మెలతో కరవు కాటకాలతో అశాంతియుతంగా వుంది. ఇది దేశాభివృద్ధికి దేశ ఐక్యతకు విఘాతం, పూర్వపు బాగున్నత్వాన్ని కాపాడడానికి అందరూ సమైక్యంగా "కృషి చేయా"లని రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ శనివారం ఉస్మాన్‌గంజ్‌లో గుమస్తా సంఘ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు.

శ్రీ వాసుదేవకృష్ణాజీ నాయక్‌పు సంఘ కార్యాలయంవద్ద ఉస్మాన్ గంజ్ గుమాస్తాల సంఘం పక్షాన శ్రీయుతులు వి. వాసుదేవ, వి. రామప్రయ్య, వై. భద్రయ్య, జి. శ్రీహరి, ఎం. దాస్య, ఎం. చిన్న, అంజయ్య, వి.సాంబయ్య, ఆర్.జగన్నాథం, కె. తోప్పు, వి. రాములు, వెంకటరావు కాచీకోలర్ స్వాగతం చెప్పారు.

తరువాత జరిగిన గుమాస్తా సంఘ బహిరంగ సభలో కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి ప్రసంగిస్తూ గుమస్తాల సంఘం అన్నంత మాత్రాన ఇది యజమానులపు వ్యతిరేక సంఘమని భావించడం పొరబాటని గుమస్తాలు యజమానుల సంబంధాలు మొదటి నుంచి అన్యోన్య భావసంబంధాలుగా వుంటూ వచ్చాయని. అలాగే ఇక ముందు కూడా వుండాలని, న్యాయసమ్మతమయిన గుమాస్తాల కోర్కెలను నెరవేర్చడంలో యజమానులు, తమ స్వార్థాన్ని విడనాడి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి శాసన సభ్యులు శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త అధ్యక్షత వహించారు.

శ్రీ సీతయ్యగుప్త తమ అధ్యక్షోపన్యాసంలో గుమస్తాలకు నేడు ఇవ్వబడుతున్న వేతనాలపై 50 శాతం పరుపు జీతాలు పెంచాలన్న గుమస్తాల న్యాయసమ్మతమయిన కోర్కెను యజమానులచేత ఒప్పింప చేయడంలో తాము తప్పకుండా కృషిచేయగలమని హామీనిచ్చారు.

శ్రీ వై. భద్రయ్య, తమ స్వాగతోపన్యాసంలో చాలీచాలని జీతాలకు గుమస్తాలెదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

గాంధీజీ సమాధివద్ద ప్రార్థనలు

న్యూఢిల్లీ, జనవరి 31—

గాంధీజీ సమాధివద్ద రెండున్నర గంటల సేపు ప్రార్థనలు జరిగాయి. ఉపనిషత్తులు, ఇతర మత గ్రంథాలనుంచి కొన్ని భాగాలను చదివారు, భజనలు చేశారు. నిన్న ఎన్. జి. ఓ.లు అందరు తమతమ కార్యాలయాలకు వెడుకున్నారు.

ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలన్నీ యథాప్రకారం పనిచేస్తున్నాయి.

"కుల విభేదాలను విస్మరించి కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూర్చండి"

-మంగళగిరి సభలో శ్రీ తిమ్మారెడ్డి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 30—

కుల విభేదాలు విస్మరించి రానున్న ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు ఘనవిజయం చేకూర్చాలని నేటిరాత్రి మంగళగిరిలో జరిగిన సభలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి కోరారు.

ఈ ఎన్నికలలో 250 మంది కాంగ్రెసు అభ్యర్థులు రాష్ట్ర శాసనసభకు ఎన్నిక కాగలరని ఆయన ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

వ్యవసాయదారులకు కలుపు మొక్కలు చేసే హాని విషయం బాగా తెలుసునని, అవిధంగానే కాంగ్రెసు సంస్థలో కలుపు మొక్కలు దాగా అభివృద్ధి చెందుతున్నాయని, వాటిని తీసివేయడం అవసరమని పేర్కొన్నారు.

నేను దేశంలో అసలు కాంగ్రెస్‌కంటె నకిలీ కాంగ్రెస్ బలంగా వున్నదని అన్నాడు. కాంగ్రెస్ మహాసంస్థ అని, అట్టి సంస్థలోకి ఏ పార్టీవారు వచ్చినా చేర్చుకొనడం జరిగిందని, అందుచేత అసలు కాంగ్రెస్, నకిలీ కాంగ్రెస్ సభ్యులను గుర్తించడం కష్టమవుతోందని ఆయన పేర్కొన్నారు.

అనేక అనుభవాలు కాంగ్రెస్ కలిగిస్తున్నదని, పరిపాలనానుభవం సమకూర్చుకొనడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డి మంచి అనుభవం గణించారని, ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించారని పేర్కొన్నారు.

ఎన్నికల అనంతరం ప్రధాని ఎవరుఅన్న విషయంపై నాయకులు చర్చిస్తున్నారని, దేశానికి నాయకత్వం వహించగల శక్తిసామర్థ్యాలు శ్రీమతి ఇందిరా గాంధికి తప్ప మరెవ్వరికి లేవని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టికి అధికారం చేపట్టే అర్హతగాని, యోగ్యతగాని లేదని అన్నారు.

గత అయిదు సంవత్సరాల చరిత్రలో మనకు అనేక విషయాలు బోధపడ్డాయని. పాకిస్తాన్‌లో సంఘర్షణలో ఇండియన్ ముస్లిములు పాకిస్తాన్‌కు సహాయపడతారని అంటారని, వారి ఆశలు అడియాసలయ్యాయని అన్నారు., ఆ యుద్ధంవల్ల మన సైనికుల ధైర్యసాహసాలు ప్రపంచానికి వెల్లడియ్యాయని, ఆ సమరంలో మంగళగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుమారుడు శ్రీ అచ్యుతరాయలు చేరుకోసం ఆహుతి అయ్యాడని, అట్టి వీరుని తండ్రినే నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించడం జరిగిందని, అట్టి వీరుని జ్ఞాపకం చేయడానికే తాము ఈ నియోజకవర్గంలో పర్యటిస్తున్నామని ఆయన వివరించారు.

ఐదు ఏళ్ళకు ఒకసారి ఎన్నికల పండుగ వస్తుందని, నెల రోజులపాటు దానిని కొనసాగిస్తారని అన్నారు. కులతత్వ విభేదాలు విస్మరించి కాంగ్రెసు అభ్యర్థులైన శ్రీ కొత్త రమూరామయ్యకు, శ్రీ తులాబందుల నాగేశ్వరరావుకు ఓట్లు వేసి నెగ్గించాలని కోరారు.

సమావేశం చేసిన నాయకుడు శ్రీ దామెర్ల రమాకాంతరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ ఎం, నరసింహస్వామి స్వాగతం చెప్పారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గంగాధరరెడ్డి కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కొండవల్లి కృష్ణారెడ్డి, శ్రీ అన్నె సంజీవయ్య ప్రసంగించారు.

శ్రీ తులాబందుల నాగేశ్వరరావు వందన సమర్పణ చేస్తూ కాంగ్రెసు అభ్యర్థులకు విజయం చేకూర్చాలని కోరారు.

ఉదయం శ్రీ తిమ్మారెడ్డి తాడేపల్లి, నంబూరు గ్రామాలు సందర్శించి కాంగ్రెస్ కార్యకర్తల సభలలో ప్రసంగించారు.

రాత్రి 10 గంటలకు నూతక్కిలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ప్రసంగించారు.

గ్రామోద్యోగుల వేతనాల హెచ్చింపు

ప్రభుత్వం ప్రకటనపట్ల శ్రీ లక్ష్మీనరసింహారావు హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 30 — గ్రామోద్యోగుల జీతాలు పెంచుతూ ప్రభుత్వం చేసిన ప్రకటనపట్ల రాష్ట్రంలోని గ్రామోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. లక్ష్మీనరసింహారావు హర్షం వెలిబుచ్చారు.

భద్రాచలం ప్రాంతంలోని గ్రామోద్యోగులకు వేతనాలు చెల్లించడంలేదన్న లోపాలను పరిశీలించి దానికి తాను ఆ ప్రాంతానికి వచ్చే నెలాఖరులో వెళ్ళగలనని రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు హామీ నిచ్చినట్టుకూడా ఆయన తెలియ చేశారు.

నల్గొండ జిల్లా హుజూరు నగర్ తాలూకాలోని గ్రామోద్యోగులకు రెండు సంవత్సరాలనుంచి జీతాలను చెల్లించని విషయాన్ని గురించి రెవిన్యూ బోర్డు సభ్యునికి గ్రామోద్యోగుల సమాఖ్య ఒక మెమొరాండం సమర్పించింది.

ఉద్యోగులకు కార్యాచరణ సమితి అభినందనలు

హైదరాబాద్, జనవరి 30—అతి రోజుల పాటు జయప్రదంగా సమ్మెచేయడంద్వారా "మహత్తర విజయం" సాధించినందుకు రాష్ట్రంలోని నాల్గులక్షల ఎన్. జి. ఓ.లకు ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి నేడు అభినందించింది.

కేంద్రం రేట్లతోపాటు కరువుభత్యంలోనూ జరిగిన పోరాటంలో ఉద్యోగులు విజయం సాధించినా కరవు భత్యాలకు జరిపిన ప్రాతిపదికపై ఒకే వివాదాన్ని రూపొందించాలన్న ప్రధానమైన కోర్కెను ఇంకా సాధించవలసి వున్నదని సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ డి. సత్యనారాయణరావు అన్నారు.

ఈ లక్ష్య సాధనకు తీవ్రకృషి చేయాలని ఆయన అన్నారు.

దేశంలోని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కనీస కోర్కెల సాధనలో మనభుజంగా సహకారం లభించగలదన్న అనుభవాన్ని శ్రీ సత్యనారాయణ వెలిబుచ్చారు.

శ్రీ కె. వి. కృష్ణారెడ్డి అభినందనలు

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కార్యాచరణ సమితి తరఫున ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

చరిత్రాత్మకమైన సమ్మెజరిపి విజయం సాధించినందుకు ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. జి. ఓ. లను, ఉపాధ్యాయులను అభినందిస్తూ సమైక్యత దృష్ట్యా ఇకముందు కార్మికుల పోరాటాన్ని ప్రభుత్వోద్యోగులు బలపరచాలని కోరారు.

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్‌శాఖ కార్యదర్శి శ్రీ జి. రామవందర్, విద్యుత్ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శికూడా ప్రభుత్వోద్యోగులను అభినందించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ టి. పాండు జన్యం ఒక పత్రికా ప్రకటనలో ఉద్యోగులను, ఉపాధ్యాయులను అభినందించారు.

హైదరాబాద్, జనవరి 31—విశాఖపట్నం జిల్లా గాజువేగ గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదం బాధితుల సహాయార్థం అయిదువేల రూపాయల విరాళాన్ని రాష్ట్ర గవర్నర్ మంజూరుచేశారు.

క్లబ్ ఛార్టర్ నైట్‌ను జరిపింది.

నెల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ మస్తాన్‌రెడ్డి జిల్లా లయన్స్ గవర్నర్‌పు, తదితర అతిథులకు స్వాగతం చెప్పారు.

లయన్ సీతారామయ్య కొత్త సభ్యుల ప్రవేశోత్సవం నిర్వహించారు.

మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి ఎన్నికల ప్రచార పర్యటన

కనిగిరి, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫిబ్రవరి ఒకటి, రెండు, మూడు తేదీలలో పర్యటించి కాంగ్రెసు అభ్యర్థులకే ఓట్లు వేయవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేస్తూ, ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

ఫిబ్రవరి నాలుగవ తేదీన ఆయన నెల్లూరుకు వస్తారు.

పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెసువారి విద్రోహచర్యలు

ఎ.ఐ.సి.సి. కార్యదర్శి సాదిక్ ఆలీ నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 30—

రానున్న జనరల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెసువాదులు విద్రోహచర్యలకు దిగడాన్ని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ గర్హించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా కాంగ్రెసువాదులు విద్రోహచర్యలను గురించి వార్తలు వచ్చినవని అంగీకరిస్తూ, తాను గత మంగళవారం ఢిల్లీనుంచి బయలుదేరేవరకు ఎ. ఐ. సి. సి. కి ఎట్టి ఫిర్యాదులు అందలేవని ఆయన తెలియజేశారు.

ఏ. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి కార్యకలాపాలపై విద్యామంత్రి శ్రీ బలరామ్ రెడ్డి ఏమైనా ఫిర్యాదుచేశారా అని ఒకవిలేకరి ప్రశ్నించగా ఆయన పై విధంగా సమాధానం చెప్పారు.

ప్రభుత్వం ఏర్పరచడానికి తగిన ప్రతిపక్షాలు ఏవీ లేనందువల్ల అన్నిరాష్ట్రాలలోను కాంగ్రెసు పార్టికి మెజారిటీ లభించగలదన్న విశ్వాసాన్ని శ్రీ సాదిక్ ఆలీ వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడురోజుల ఎన్నికల పర్యటన ముగించుకొని శ్రీ సాదిక్ ఆలీ నేటి రాత్రి బెంగుళూరు వెళ్ళారు.

అంతరరాష్ట్రీయ సాంస్కృతిక కార్యక్రమాలు

దేశ సమైక్యతకు దారితీయగలవని ఖమ్మంలో శ్రీ గున్నాథరావు వివరణ

ఖమ్మం, జనవరి 31— మహారాష్ట్రానికి చెందిన అల్పన కళాకేంద్రం నుంచి కళాకారుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడ శ్రీ వెంకట లక్ష్మీటాకీస్‌లో మహారాష్ట్ర సంప్రదాయానికి చెందిన నృత్య, నాటక ప్రదర్శనను ఇచ్చింది.

అంతరరాష్ట్రీయ సాంస్కృతిక జట్టుల మార్పిడి పథకం కింద భారత ప్రభుత్వం ఆధ్వర్యాన వీరు పర్యటిస్తున్నారు.

బృందం నాయకురాలు శ్రీమతి సుధా కర్మార్కర్ కళాకారులను పరిచయంచేసి కార్యక్రమాలను హిందీలో వివరించారు. శ్రీ కె. మాధవరావుతెలుగులో అనువదించారు.

సురేష్ కిమ్కర్, చమూరి ఉత్తర, ప్రవీణ, నీలఅశా, రాజారాంలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఈ ఉత్సవానికి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలవల్ల భారతదేశంలోని వివిధ ప్రాంతీయ ప్రజలమధ్య ఒకరి సంస్కృతిని మరొకరు తరచు చేసుకొనే అవకాశముందని, ఇందువల్ల దేశ సమైక్యతకు అవకాశం గలదని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు. శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ గావించారు.

కారు ప్రమాదంలో బెంగాల్ కమ్యూనిస్టు కార్యకర్త మరణం

శ్రీ భవానీసేన్‌తోసహా మరి అయిదుగురికి గాయాలు

పూర్ణియా, జనవరి 31— పూర్ణియా జిల్లాలోని మహానంద వంతెనమీద మొన్న రాత్రి జరిగిన కారు ప్రమాదంలో ఇండియా మితవాద కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు దినాజ్‌పూర్‌వాస్తవ్యులు శ్రీ అర్. భట్టాచార్య మరణించారు. బెంగాల్ పార్టీ కార్యదర్శి శ్రీ భవానీసేన్‌తో సహా మరి అయిదుగురికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

కమ్యూనిస్టు నాయకులు ముగ్గురు ఇతర కార్యకర్తలతో కలసి బహిరంగ సభలలో పాల్గొనే నిమిత్తం ఒక టాక్సీలో సభ్యుడు దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లాంపూర్ సబ్‌డివిజన్‌కు వెళ్లారు. వారు మార్గాలో జరగనున్న చురోక సభలో ప్రసంగింతడానికి వెడుతున్నప్పుడు మహానంద వంతెన వద్ద టాక్సీ ప్రమాదానికి లోనైంది. దానితో రెండవ వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొన్నది.

లారీ డ్రయివరు బండిని వదిలిపెట్టి పరారైనాడు.

అదే సమయంలో కిషన్‌గంజ్ నుంచి జీపులో ప్రయాణంచేస్తున్న కొందరు సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తలు టాక్సీ డ్రయివర్‌తో సహా అక్కడి వ్యక్తులను తమ బండిలోఎక్కించికొని, పూర్ణియాసదర్ ఆసుపత్రికి తీసికొని వెళ్ళారు. శ్రీ భట్టాచార్య మొన్న ఆసుపత్రిలో మరణించారు.

యోగిరాజ్ సూర్యదేవ్

అంబాలా, జనవరి 31—విశ్వ సమాజ్ అధ్యక్షుడు యోగిరాజ్ సూర్యదేవ్ ఇంతవరకు అయిదు పౌనుల బరువు కోల్పోయారు. శ్రీ సూర్యదేవ్ సంపూర్ణ గోవధ నిషేధాన్ని కోరుతూ నిన్నటికి అయిదు రోజులుగా నిరశన దీక్ష సాగిస్తున్నారు.

వి. కామేశ్వరరావు మృతి

హైదరాబాద్, జనవరి 31—లేబర్ కోర్టు ప్రీసైడింగ్ ఆఫీసర్ శ్రీ వి. కామేశ్వరరావు గాంధి ఆసుపత్రిలో హృద్రోగం వల్ల నిన్న మరణించారు.

ఈయనకు భార్య, అయిదురుగు కొడుకులు, ఒక కూతురు వున్నారు.

నేటి ఉదయం అంత్యక్రియలు జరిగాయి.

దొంగ కలపను చేరవేసిన లారీ

ప్రభుత్వం స్వాధీనం చేస్తూ మార్కాపురంలో తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జనవరి 31— స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేటు 20 వ తేదీన ఆత్మకూరుకు చెందిన ఎం. హుసేన్ సాహెబ్, షేక్ ఖాసిం వురఫ్ రెడ్డికాసు అనే వారికి 1882 ఆంధ్రప్రదేశ్ అడవుల చట్టం 21 (ఇ) సెక్షన్ V కింద ఒక్కొక్కరికి రు. 250లు జరిమానాను నిషేధించిన పచ్చి వెదుళ్ళను నరికినందుకు విధిస్తూ తీర్పుచెప్పారు.

మరిఆరుగురు ముద్దాయిలకుఒక్కొక్కరికి రు. 25/ ల జరిమానాను ఆ వెదుళ్ళను చేరవేసినందుకు విధించారు.

వెదుళ్ళను చేరవేస్తున్న రు 40 వేల విలువగల పబ్లిక్ లారీని ప్రభుత్వం స్వాధీనం చేస్తూ కూడా ఆయన తీర్పుచెప్పారు.

గిద్దలూరు జిల్లా ఫారెస్టు శాఖాధికారి శ్రీ నాగరత్నం దోర్నాల్ ఫారెస్టు అధికారి శ్రీ డి. శంకరరావు సహాయంతో ఈ లారిని పట్టుకున్నాడు దోర్నాల్ ఫారెస్టు శాఖాధికారి శ్రీ పి.నారాయణరెడ్డి సహాయంతో ప్రభుత్వం న్యాయవాది శ్రీ వి. ఎల్. ఎన్. శాస్త్రి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ముద్దాయిల తరపున శ్రీ రామచంద్రరావు హాజరయారు.

కాకినాడలో కాంగ్రెసు ఎన్నికల సభలో గలభా

అసెంబ్లీ అభ్యర్థి శ్రీ దంటు భాస్కరరావుకు గాయాలు

కాకినాడ, జనవరి 30 — గతరాత్రి ఇక్కడ జరిగిన ఎన్నికల సభలో ఎవరోగాయి దుర్వాగా కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దంటు భాస్కరరావుకు నుదుటిపై గాయం తగిలింది.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగించిన ఈ సభలో కొంతమంది అల్లరి చేశారు.

సభ ప్రారంభమైన వెంటనే కొంతమంది శ్రీ తిమ్మారెడ్డిని గేలిచేస్తూ కేకలు వేశారు. అయిదవ ఉక్కుఫ్యాక్టరీ, జయంతిషిప్పింగ్ కార్పొరేషన్ వ్యవహారాలను గురించి అడిగి

"సుస్థిర పాలనకోసం కాంగ్రెసుకే మా ఓట్లు"

ఎన్నికల పర్యటనల సందర్భంగా అభ్యర్థులకు ప్రజల వాగ్దానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 31— సత్తెనపల్లి నియోజకవర్గం కాంగ్రెసు ఎన్నికల ప్రచార సభ మొన్న సాయంత్రం అక్కడి గాంధీ చౌక్‌లో శ్రీ జి. వి. పున్నయ్య శాస్త్రి అధ్యక్షతన జరిగినది. తొలుత శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ చి. సత్యనారాయణరెడ్డి అభ్యర్థులను తదితర పెద్దలను పరిచయం చేశారు. కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తూ, వ్యక్తిగత దూషణలు సమంజసం కావని, సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అనేకు సీతనగ పర్యంతం కాంగ్రెసు ఏనా పరొక పార్టీ అధికారంలోకి రాలేదని, ప్రజాస్వామ్యం సుస్థిరతకు కాంగ్రెసునే గెలిపించవలెనని ఆయన పేర్కొన్నారు.

మనతోపాటు స్వాతంత్ర్యాన్ని సంపాదించిన దేశాలలో చాలా భాగం సైనిక పరిపాలనకు లోనయాయని, మనదేశంలో అటువంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం లేదని ఆయన తెలియచేస్తూ, ఈ పాటి తక్కువ వ్యవధిలో ఇంతటి అభివృద్ధిని సాధించిన దేశం ఇంకొకటి లేదని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని ఊరకే విమర్శిస్తే ప్రయోజనం లేదని, కొన్ని వందల సంవత్సరాలు కడచిన పిదపకాని అమెరికా, తదితర దేశాలు బాగ్యర్యంతో తులదూగలేకపోతున్నాయని, మన దేశానికి ఏదయినా మేలు చేస్తే అది కాంగ్రెసు ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు.

దారిద్ర్య నిర్మూలన ప్రధానాశయంగా పెట్టుకొని, కుల మత వర్గ రహితంగా ప్రజా సేవ చేస్తున్న కాంగ్రెసుకే విజయం చేకూర్చవలసినదిగా శ్రీ రఘురామయ్య కోరారు.

అసెంబ్లీ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మానుకొండ నరసింహారావు మాట్లాడుతూ మాటలు కాక చేతలు కావలెనని, అందుకు ప్రతి వారు కృషి చేయవలెనని విజ్ఞప్తిచేశారు.

శ్రీ దేనియల్ భగవతార్ ప్రశంసా పద్యాలను చదివారు. కాంగ్రెసును గెలిపించవలసిన అవశ్యకతను వివరిస్తూ శ్రీయుతులు ఎం. ఎస్. చింతలపాటి, లక్కరాజు సూర్యనారాయణశర్మ ప్రభృతులు ప్రసంగించారు.

అనేక సంస్థలవారు, పట్టణ ప్రముఖులు శ్రీయుతులు రఘురామయ్య, నరసింహారావులకు పుష్పమాలలు వేసి మాటలద్వారా కాక చేతలద్వారా దేశాన్ని సుసంపన్న చేస్తున్న కాంగ్రెసుకే అఖండవిజయం చేకూర్చగలమని వాగ్దానం చేశారు.

అబ్బూరు సర్పంచ్‌గా, సత్తెనపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులుగా తదితర ప్రజాహిత కార్యక్రమాలలో శ్రీ నరసింహారావు చేసిన కృషిని సభాధ్యక్షులు శ్రీ పున్నయ్య శాస్త్రి ప్రశంసించారు. శ్రీ కొప్పురావూరి వెంకట్రావు కృతజ్ఞతతో సభ ముగిసినది.

బహిరంగసభకు ముందు శ్రీయుతులు రఘురామయ్య, నరసింహారావులను పురప్రముఖులే పెద్ద ఊరేగింపుతో సభాస్థలికి తీసికొనివచ్చారు. ఈ సభకు చుట్టుపట్ల గ్రామాల నుంచి జనం విపరీతంగా వచ్చారు.

పేరేచర్ల

ఇక్కడ సర్పంచి శ్రీ బి. సాంబశివరావు నాయకులకు స్వాగతంచెప్పారు. రాత్రికి జరిగిన బహిరంగసభలో అధ్యక్షత వహించిన శ్రీ జి.వి. పున్నయ్యశాస్త్రి ప్రతిపక్షాల కార్యక్రమాన్ని నిశితంగా విమర్శించారు. అసెంబ్లీ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చేబ్రోలు హనుమయ్య కాంగ్రెసు ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కేంద్ర మంత్రి, గుంటూరు పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్త రఘురామయ్య ఈ నాడు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిన అవశ్యకతను విపులీకరించారు.

నంద్యాల

నంద్యాల, జనవరి 31—దేశంలో అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ, కాంగ్రెసు సంస్థ అనేక ప్రజాహితకార్యాలను గతఇరవై యేళ్ళుగా చేస్తూవుండగా, ప్రతిపక్షాలవారు వాటిని గమనిస్తూనే కాంగ్రెసును పనిపెట్టుకొని విమర్శిస్తున్నారని, దేశపరిపాలన స్థోమత ఒక్క కాంగ్రెసుసంస్థకు మినహా ఇతర ప్రతిపక్షాలకు లేదని పార్లమెంటు సభ్యులు ప్రస్తుత నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మొన్న ఇక్కడ ఏర్పాటు చేసిన గొప్ప బహిరంగసభలో ఉద్ఘాటించారు. సభకు పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఆత్మకూరు నాగభూషణం శెట్టి అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు నివర్తి వెంకటసుబ్బయ్య, దేశీయ కుప్పారావు, రాజా పెద్దసుబ్బారాయుడు, టి. సుందరరాజు, కె. వి. నారాయణ, గనిఖాన్, సి. హాన్సేన్, మియాసామియా, శంకరప్ప తదితర ప్రముఖులు ప్రసంగిస్తూ పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు శ్రీయుతులు పెండేకంటి వెంకటసుబ్బయ్య, ఎస్.బి.నబిసాహెబ్‌లను గెలిపించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, జనవరి 31— ఈ నియోజకవర్గంనుంచి ఖరల ఎన్నికలకుపోటీ చేస్తున్న కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీఅల్లూరి కృష్ణారావు మొన్న రాత్రి సభలో మాట్లాడుతూ, పట్నంలో కాలేజీ, మున్సిఫ్‌కోర్టు ప్రారంభంకావడం, రైల్వే లెవెల్‌క్రాసింగ్‌వద్ద రోడ్డువంతెన, నీటిసరఫరాపథకం మంజూరు కావడానికి తామే కారకులమని చెబుతూ తమను గెలిపించవలసినదిగా కోరారు.

ఏలూరు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మాలె వెంకటనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెసు అభ్యర్థులుగా నియమితులయినవారు సమర్థులుకాకపోయినా కాంగ్రెసు చరిత్రనుబట్టి కాంగ్రెసు అభ్యర్థులనే ఓటరులు బలపరచవలసినన్నారు.

హిందూపురం

హిందూపురం, జనవరి 31— ఈ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన హిందూపురం శాసనసభకు పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి విజయానికి అహర్నిశలు శ్రీయుతులు బి. నారాయణరెడ్డి, డి. ఎన్. ఉగ్రారెడ్డి, కోట నాగిరెడ్డి, బి. సి. రామిరెడ్డి, ఎస్. నారాయణరెడ్డి, కిరికెర నారాయణరెడ్డి, దొంతి సూర్యనారాయణయ్య శ్రేష్ఠి ప్రభృతులు అశేష కృషి చేస్తూ ఆయన విజయానికిపాటుపడుతున్నారు.

బెల్లంపల్లి

బెల్లంపల్లి, జనవరి 31— మొన్న బెల్లంపల్లి గాంధీ చౌక్‌లో మండల కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన శాసనసభ్యులు శ్రీ కె. భీమారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. స్థానిక ప్రముఖ నాయకులు శ్రీయుతులు వి. జి. దొరైస్వామి, టి. తిరుపతి, సాహెబ్ అలీ, కె. రాజశేఖరాచారి, ఎం. రాజమల్లు, డి. పాపరెడ్డి, పి.రంగయ్య కాంగ్రెసు సాధించిన సమస్యలను విపులీకరించి, కాంగ్రెసు సంస్థ అభివృద్ధికి, దేశాభివృద్ధికి, దేశక్షేమానికి, కాంగ్రెసు వ్యక్తులకే తమ ఓట్లు ఇచ్చి విజయంచేకూర్చవలసినదిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ ఎం రామచందర్ అభినందనలతో సభ జయప్రదంగా ముగిసినది.

సంపర

కాకినాడ, జనవరి 31—సంపర నియోజకవర్గం కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యాలయానికి 25వ తేదీ సాయంత్రం ఇక్కడ రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రారంభోత్సవం చేశారు. అనేక గ్రామాలనుంచి వచ్చిన 400 మంది కాంగ్రెసు కార్యకర్తలు ఈ ప్రారంభోత్సవం సభకు హాజరయారు.

శ్రీ ఆర్. రామలింగరాజు (ఎం.ఎల్.సి.) శ్రీ ఎమ్. తిరుమలరావు (ఎం.పి.) శ్రీ డి. భాస్కరరావు (ఎం.ఎల్.ఎ) లు ప్రసంగిస్తూ కాంగ్రెసువాదులు సమైక్యంగా వుండాలని విజ్ఞప్తిచేశారు.

సంపర అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చెరుకువాడ వెంకటరత్నం వందన సమర్పణ చేశారు.

మంగళగిరి

మంగళగిరి, జనవరి 31— మంగళగిరి నియోజకవర్గంలోని గ్రామాలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తులాబందుల నాగేశ్వరరావు ప్రచారంచేస్తూ పెదవడ్లపూడిలో జండా ప్రతిష్ఠ చేశారు. శ్రీయుతులు భవనం వెంకట్రామయ్య, చలపతిరావు, శరణం పకీరయ్య దేశంలో అనావృష్టి, కొన్నిచోట్ల అతివృష్టి కలిగి పండలు తగ్గాయని, అందువల్ల తిండిగింజల కొరత కలిగినదని వివరించి, కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసినదిగా అభ్యర్థించారు.

దోలాసాగరంలో జాతీయజండా ప్రతిష్ఠ శ్రీ నాగేశ్వరరావు జరిపారు. మంగళగిరి సమితి అధ్యక్షులు శ్రీ ఎ.వెంకట్రామారెడ్డి, శ్రీ ధర్మజ్ఞాని ఉభయ కమ్యూనిస్టు పార్టీలవారు చేస్తున్న ప్రచారాలను ఖండించి, ప్రచార ప్రభావాలకు లోనుగాక ప్రజలు కాంగ్రెసు అభ్యర్థులకు ఓట్లు ఇచ్చి గెలిపించమని కోరారు.

మంగళగిరిలో 26వ తేదీన పూరేగింపుతో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. చేనేత నాయకులు, పరప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాతమంగళగిరిలో యువజన కాంగ్రెసు కార్యాలయం వద్ద జండా ప్రతిష్ఠ జరిపారు. శ్రీ వి. వీరాస్వామి అధ్యక్షతన 28వ తేదీన సభజరిగినది. సభలో శ్రీనాగేశ్వరరావు వెనుకబడిన తరగతులకు కాంగ్రెసు ప్రభుత్వం చేసిన సౌకర్యాలను వివరించారు. శ్రీ అందె హనుమంతరావు కాంగ్రెసు అభ్యర్థికి ఓట్లు ఇచ్చి గెలిపించమని కోరుతూ అభివందన సమర్పణ చేశారు.

గూడూరు

బందరు, జనవరి 31— కృష్ణాజిల్లా మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన గూడూరులో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయాన్ని శ్రీ చాపరాల బ్రహ్మానందరావు ప్రారంభించారు. ఇంటింటా కాంగ్రెసు జెండాలతో అలంకరించారు.

చెన్నూరు

సూర్యాపేట, జనవరి 31— శ్రీ కె. మధుసూదనరెడ్డి అధ్యక్షతన వడ్డేకొత్తపల్లి, కొరిపెల్లి, కొడకండ్ల, పోచారం, వంగర, రంగాపురం, తొర్రూరు గ్రామాలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి ఎన్. విమలాదేవినే గెలిపించవలసినదిగా శ్రీ ఎన్. యతిరాజరావు, శ్రీరాం అప్పయ్య మొదలయినవారు ప్రచారం చేస్తున్నారు. కొడకొండ్ల, కొత్తపల్లి, తొర్రూరు, పాలకుర్తి, మొదలయినచోట్ల ఎన్నికల ప్రచార కాంగ్రెసు ఆఫీసులను నెలకొల్పినట్టు వారు తెలిపారు.

నంద్యాల

నంద్యాల, జనవరి 31- స్థానిక కాంగ్రెసు కార్యాలయంలో ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య మొన్న ప్రసంగిస్తూ, ప్రస్తుతం దేశంలోగల క్లిష్ట పరిస్థితులు తొలగవలెనంటె కాంగ్రెసు పరిపాలనే అవసమని విజ్ఞప్తిచేశారు. స్థానిక ముస్లిములు, సుమారు అయిదువందల మంది కార్యకర్తలు శ్రీ మియా సాహెబ్‌మియా అధ్యక్షతన కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై కాంగ్రెసు అభ్యర్థినే గెలిపించడానికి శపథం తీసుకున్నారు.

ఏలూరు

ఏలూరు, జనవరి 31—గత పది రోజుల నుంచి ఏలూరు నియోజకవర్గంలోని వివిధవార్డులలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం సమర్థవంతంగా కొనసాగుతున్నది. మొన్న కాంగ్రెసు అసెంబ్లీ అభ్యర్థి శ్రీ మాలే వెంకట నారాయణ, పార్లమెంటు అభ్యర్థి శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ వివిధ వార్డులలో జండా ప్రతిష్ఠాపనలు జరిపారు. కాంగ్రెసు అభ్యర్థులకు అనేక వార్డులలో మంగళవాయిద్యాలతో స్వాగతం చెప్పారు. వంగాయిగూడెంలో శ్రీయుతులు కళగర ఆంజనేయులు, రుద్రవెంకటేశ్వరరావు,వన్నెంరెడ్డిసుబ్బారావు జిల్లా కాంగ్రెసు కార్యాలయం వద్ద శ్రీ ముయ్యూరి చుక్కమ్మ, దావులెట్టిపేటలో శ్రీ నరహరశెట్టి సూర్యనారాయణ, శ్రీ కొమ్మారాజు చంద్రరావు, గాంధీనగరంలో శ్రీ కమ్ముల సుబ్బయ్య, సత్యనారాయణపేటలో శ్రీ పచ్చా సత్యనారాయణ, మరిపెద్దు వార్డులలో పలువురు పట్టణ ప్రముఖులు కాంగ్రెసు ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారు. గాంధీనగరం సెంటర్‌లో శ్రీ అముదాల అప్పలస్వామి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. అసెంబ్లీ అభ్యర్థి శ్రీ మాలే, శ్రీ శిరిపల్లిసత్యనారాయణ ప్రభృతులు ఉపన్యసించారు.

దెందులూరు

దెందులూరు నియోజకవర్గంలో కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మొటపర్తి రామమోహనరావు తరపున ప్రచారం తారస్థాయిని అందుకొన్నది.

బందరు

మొన్న రెండుమైళ్ళ పొడవున రిక్షాలతో కాంగ్రెసు కార్యకర్తలు ఊరేగారు. ప్రతివార్డులోను ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారు.శ్రీయుతులునాయుడునాగేశ్వరరావు, పేర్ని కృష్ణమూర్తి, భాగవతుల రామారావు ప్రభృతులు కాంగ్రెసు ఆశయాలను ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల విశేషాలు

రిటైర్డ్ ఆఫీసర్‌లు, హరిజన దంపతుల జంటల పోటీ

హైదరాబాద్, జనవరి 21— రానున్న జనరల్ ఎన్నికలలో హరిజన దంపతులు రెండు జంటలు రాష్ట్రంనుంచి పోటీచేస్తున్నాయి.

వీరిలో ఒక జంట శ్రీ బి. అంజన్న, ఆయన భార్య రుక్మిణీదేవమ్మ వీరిద్దరూ ప్రస్తుతం ఒకరులోక్‌సభ సభ్యులు, మరొకరు అసెంబ్లీ సభ్యులు. ఇప్పుడు వీరిద్దరూ కాంగ్రెసు టికెట్‌లపైన నెల్లూరు నియోజకవర్గంనుంచి, మదకశిర నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నారు.

మరొక హరిజనజంట శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి జె. రాజమణిదేవి ఇండిపెండెంటులుగా అసెంబ్లీకి పోటీచేస్తున్నారు.

* * *

ఉక్కుకర్మాగారోద్యమం సందర్భంగా ఇటీవల శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన ముగ్గురు ప్రతిపక్షనాయకులు లోకసభకు, అసెంబ్లీకి పోటీచేస్తున్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి.లచ్చన్న శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి, సోంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు.

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం విశాఖపట్నం పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి ఇండిపెండెంట్లుగా పోటీచేస్తున్నారు.

గోవధ నిషేధోద్యమకార్యకర్త శ్రీ వందే మాతరం రామచంద్రరావు హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి, తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నారు.

రాష్ట్రప్రభుత్వం నుంచి ఇటీవలనే రిటైర్ అయిన ఇద్దరు అధికారులు ఒకరులోకసభకు, మరొకరు అసెంబ్లీకి పోటీచేస్తున్నారు.

రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ శ్రీ హెచ్. ఆర్. సాయిబాబారావు గుడివాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి, రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ శ్రీ బి. రాజారావు మదకశిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో అఫ్ఘనిస్తాన్ రాజదంపతులకు ఉపరాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ స్వాగతం

రాజమండ్రిలో శిశు ఆహారోత్పత్తికి ఏర్పాట్లు

పాల పరిశ్రమ కేంద్ర భవనానికి శంకుస్థాపనచేస్తూ మిల్క్ కమిషనర్ వివరణ

రాజమండ్రి, జనవరి 31—

ప్రపంచం మొత్తంలో వున్న పశు సంపదలో 20 వంతులు భారతదేశంలో వున్నదని, అందులో పది వంతులు ఆంధ్రప్రదేశ్‌లో వున్నదని, పాల ఉత్పత్తిలో పంజాబ్ తర్వాత ఆంధ్రదే అగ్రస్థానమని మిల్క్ కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు చెప్పారు.

రాజమండ్రి పాల పరిశ్రమ కేంద్రం భవనానికి శ్రీ పి. ప్రభాకరరావు 27 వ తేదీన శంకుస్థాపన చేశారు.

ఈ పాంప్రాజెక్టుకు రు. 20 లక్షలు వ్యయమవుతుందని, దేనిపై ప్రభుత్వం రుణంతో దిగుమతి చేసుకున్న యంత్రాల విలువకూడా రూ మొత్తంలో వున్నదని ఆయన చెప్పారు.

విజయవాడలోని మిల్క్ ప్రాజెక్టు ఇంతవరకు రు. 70 లక్షలు ఆర్జించినదని, ఈ మొత్తంలో రు. 35 లక్షలు పాల ఉత్పత్తిదారులకు పంచిపెట్టబడినదని ఆయన తెలిపారు.

రాజమండ్రి పాల పరిశ్రమ కేంద్రంలో "శిశు ఆహారం" ఉత్పత్తికి ఏర్పాట్లు చేయబడగలవని, రాజమండ్రి పాలకేంద్రంతూర్పు గోదావరి జిల్లా సహకార రంగంలోని పాల కేంద్రాలన్నింటిలోకి పెద్దదని ఆయన పేర్కొన్నారు.

శంకుస్థాపనోత్సవానికి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ బి. రామ్‌లాల్ కిషన్ అధ్యక్షత వహించారు.

కళీలేని శుభ్రమైన పాలను ప్రజలకు సరఫరా చేయవలసిందిగా పాల ఉత్పత్తిదారులను ఆయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ మిల్క్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ కె. రామకృష్ణారావు స్వాగత వచనాలు పలికారు.

శ్రేష్ఠమైన పాల ఉత్పత్తిదారులుగా ఎన్నికైన రెడ్డి వీరరాజు,నిమ్మలపూడి గంగరాజు, రెడ్డి చంద్రరావులకు బహుమతులు ప్రదానం చేయబడినవి.

ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ డి. సర్వేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో పాలసరఫరా కేంద్రానికి శంకుస్థాపనచేసిన పాలసరఫరా శాఖ కమిషనర్ శ్రీపి.ప్రభాకరరావు

కవిరాజ కళాభవనం

గుడివాడలో కేంద్ర మంత్రి డాక్టరు రావుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జనవరి 31— ఇటీవల ఇక్కడ కవిరాజ కళాభవనానికి కేంద్ర మంత్రి డాక్టరు కె. ఎల్. రావు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మొకరాల సుబ్రహ్మణ్యశాస్త్రి, కాకాని నరసింహారావు, కోట సీతారామశాస్త్రి ప్రశంసా పద్యాలు చదివారు.

తొలుత డాక్టరు త్రిపురనేని వెంకటేశ్వరరావు స్వాగతంపలికారు. శ్రీ వెంపరాల చిన రామస్వామి వందన సమర్పణంతో సభ ముగిసినది.

సాయంత్రం కవిరాజ సాహిత్య విహారం దశమ వార్షికోత్సవం మహాసభ జరిగినది. శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య సభను ప్రారంభించారు.

శ్రీ సూరపనేని శోభనరావు వార్షిక నివేదికను చదివారు. శ్రీ విన్నకోట మాధవరావు, శ్రీ త్రిపురనేని రామస్వామి సమన్వయ వాదాన్ని కావ్యగతి విశేషాలను ప్రశంసించారు. శ్రీ మల్లంపల్లి రామలింగేశ్వరశర్మ పద్యపఠనం కావించారు. శ్రీ ఎం. సూర్యనారాయణ కూడా సభలో ఉపన్యసించారు.

ఈ సందర్భంగా శ్రీ మరిరెడ్డి పట్టాభి రామిరెడ్డి శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి అకాల మృతికి సంతాప తీర్మానం చేశారు.

శ్రీ సూరపనేని వేణుగోపాలరావు వందన సమర్పణంతో సభ ముగిసినది.

జనవరి 29వ తేదీన నార్కెల్ దాంగాలో జరిగిన ఎన్నికల సభలో దౌర్జన్యపూరిత చర్యలు సాగిచిన సందర్భంలో ఇద్దరిని అరెస్టు చేసినట్టు కలకత్తా వార్త.

రాడికల్ హ్యూమనిస్టు ఎన్నికల ప్రచారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, జనవరి 31— ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో పార్టీరహిత ప్రజాస్వామ్యం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రముఖ రాడికల్ హ్యూమనిస్టు, బాపట్ల న్యాయవాది శ్రీ మల్లాది వెంకటరామమూర్తి నిరాడంబరంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈయనను సైకిల్ గుర్తును కేటాయించారు.

శ్రీ రామమూర్తి తమ ఎన్నికల ప్రచారంలో ఓటర్లతో తమ భావాలను వివరిస్తూ, తమకు సైకిల్ గుర్తును కేటాయించారని, తాను ఒక అభ్యర్థినని చెబుతున్నారు. పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని గురించి వివరాలు తెలిపే పదిపేజీల కరపత్రాన్ని పంచి పెడుతున్నారు. ఇతర అభిప్రాయాలను వివరించే కరపత్రాలను కూడా ఇస్తున్నారు.

ఈయన తరపున ఎన్నికల ప్రచారంలో శ్రీయుతులు రాజారెడ్డి, ఎన్.వి. బ్రహ్మం, గోరా ప్రభృతులు పాల్గొంటున్నారు. ఇప్పటికి చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, పాలపర్రు, బాపట్లలో బహిరంగ సభలు జరిపారు.

గుర్తింపు చీటీంపై అభ్యర్థిపేరు, పార్టీ పేరు, ఎన్నిక గుర్తు వ్రాయవచ్చుననే ఎలెక్షన్ కమిషన్ వారి ప్రకటన పోలింగ్ బూత్‌కు వంద మీటర్ల దూరంలో ఎన్నికల ప్రచారం వుండరాదనే సూత్రానికి విరుద్ధమని వీరు విమర్శిస్తున్నారు.

ప్రజాపార్టీ అభ్యర్థి ప్రచారం

తాడేపల్లిగూడెం, జనవరి 31—తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రజాపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ప్రజా పార్టీ కార్యదర్శి శ్రీ వ్రత్తి శేషయ్య తరపున ఎన్నికలప్రచారం ప్రారంభమయినది. ప్రజలు మరొకసారి కాంగ్రెసును గెలిపించి అధికారం కట్టబెట్టడం తగదంటూ శ్రీ శేషయ్య ప్రజాపార్టీ ఆశయాలను విపులీకరించి తామింత వరకు ప్రజాసేవకునిగానే వున్నానని, ఇక ముందు కూడా అలాగే ఉంటామని అన్నారు. శ్రీ శేషయ్య మునిసిపల్ ఏరియాలో సుమారు పది బహిరంగసభలలో ఉపన్యసించారు.

రిపబ్లికన్‌పార్టీ ఎన్నికల శిబిరం ప్రారంభోత్సవం

చింతలపూడి, జనవరి 31—పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడిలోని రిపబ్లికన్ పార్టీ ఎన్నికల శిబిర ప్రారంభోత్సవం మొన్న జరిగినది. ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షులు శ్రీ వానే నాగేశ్వరరావు ప్రారంభిస్తూ, ఈ ఎన్నికలలో రిపబ్లికన్‌పార్టీ ఎందుకు పోటీ చేస్తున్నదీ వివరిస్తూ, చింతలపూడి నియోజకవర్గం రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి శ్రీ గరికి కృపలానీ సాంఘిక సేవకు, ఆయన సాధించిన ప్రజా సమస్యలను ప్రజలకు తెలియచేస్తూ, ఆయనను అధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రజలను అభ్యర్థించారు.

ఏలూరు నియోజకవర్గం అసెంబ్లీ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ గాలి జాన్ రెడ్డి కూడా తామెందుకు పోటీచేస్తున్నదీ వివరిస్తూ, ఈ నియోజకవర్గంలో శ్రీ కృపలానీని గెలిపించవలసినదిగా విజ్ఞప్తిచేశారు. ఆంధ్రప్రదేశ్ హరిజన, యువజన లీగ్ కార్యదర్శి శ్రీ డి.ఎస్.కె. మూర్తి ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ పార్టీల విధానాలు, తీరుతెన్నులను విమర్శిస్తూ రిపబ్లికన్‌పార్టీ విధానాలను, ఆశయాలను ప్రజలకు వెల్లడించారు. తాలూకా గ్రామీణ లేబర్ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ తాడేపల్లి రామచంద్రులు వందనసమర్పణంతో సభ ముగిసినది.

కేరళ గవర్నర్ శ్రీ భగవాన్ సాహే జనవరి 30వ తేదీన మాట్లాడుతూ, ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని విడనాడరాదని యువతరంవారికి ఉద్బోధించినట్టు త్రిచూరు వార్త.

వాణిజ్య సంఘాల సమాఖ్య

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, జనవరి 31—మొన్న ఇక్కడ "ది ఫెడరేషన్ ఆఫ్ ది కమర్షియల్ అసోసియేషన్స్" పేరుతో నూతనంగా సంస్థను స్థాపించారు. వినియోగదారులకు, వర్తకులకు సన్నిహిత సంబంధం ఏర్పరచి, ప్రముఖత్వంలో సహకరించి, పరస్పర సహాయ, సహకారాలను ఇవ్వడమే ఫెడరేషన్ ముఖ్య ధ్యేయమని దీనికి ప్రారంభోత్సవ జరుపుతూ ఆనరరీ మేజస్ట్రేటు శ్రీ అనుమాల నెట్టి శ్రీరాములు వివరించారు. ఫెడరేషన్ స్థాపనావశ్యకతను గురించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు : అధ్యక్షులు : శ్రీ అనుమాల నెట్టి శ్రీరాములు, ఉపాధ్యక్షులు : శ్రీ జె.ఎస్. ఆర్. ఆంజనేయులు, కార్యదర్శి : శ్రీ జన్నాజి రామస్వామిగుప్త, సహాయ కార్యదర్శి : శ్రీ పోకూరి వెంకటసుబ్బారావు, కోశాధికారి: శ్రీ కూర్మాల ఆంజనేయులు, సభ్యులు : శ్రీయుతులు గునుపూడి వెంకట సుబ్బారావు, కందుల నారాయణరావు, పచ్చిగోళ్ళ కోటేశ్వరరావు, చెరుకూరి కుటుంబరావు.

నెహ్రూ సాంస్కృతిక సంఘం ప్రథమ వార్షికోత్సవం

విజయవాడ, జనవరి 31— ఇక్కడి నెహ్రూ కల్చరల్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం మొన్న శ్రీ పి. జి. బెనర్జీ అధ్యక్షతన జరిగినది. ఉదయం శ్రీ కె.హనుమయ్య హెడ్ పోస్టాఫీసు సెంటరులో జాతీయ పతాకను ఎగురవేశారు. సభలో శ్రీయుతులు ప్రభాకరరెడ్డి గుప్త, జహిరుద్దీన్, ఖయ్యూర్, రాధాకృష్ణమూర్తి ఉపన్యసించారు. వక్తలు నెహ్రూ ఆశయాలను ఆచరణలో పెట్టవలసినదిగా సలహాలు ఇచ్చారు. చివర శ్రీ రాజశేఖర పాండ్య "మిమిక్రి" చేశారు. శ్రీ మిర్జా వందన సమర్పణంతో సభ ముగిసినది.

కరీంనగరం ఆఫీసర్స్ క్లబ్బు కొత్త కార్యవర్గం

కరీంనగరక, జనవరి 31— కలెక్టర్ శ్రీ సి.బి.రావు రిపబ్లిక్‌దినోత్సవంనాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికయారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహమ్మద్ అలీ ఉపాధ్యక్షునిగాను, శ్రీ శేషగిరిరావు కార్యదర్శిగాను, కేయురుపల్ సంయుక్త కార్యదర్శిగాను, మరి అయిదుగురు సభ్యులతో మేనేజింగ్ కమిటీని కూడా ఎన్నుకొన్నారు.

సాయంత్రం క్లబ్ నిర్వహించిన వార్షిక ఆటల పోటీలో అనేకమంది ఆఫీసర్లు,వారి సతీమణులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలోనే ఆఫీసర్స్ ఎలెవెన్ జట్టుకు, ఎస్.ఆర్.ఆర్. కాలేజి జట్టుకు క్రికెట్ పోటీ జరిగింది.

తెనాలిలో సంక్షేమ బృందంచే ఆసుపత్రులలోని రోగుల పరామర్శ

తెనాలి, జనవరి 31— ముప్పయిమంది సభ్యులతో కూడిన తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాల యువక సంక్షేమ బృందం శ్ర

అల్లర్ల కారణంగా చావన్ జోధపూర్ సభ రద్దు

--కాంగ్రెసు అభ్యర్థికి రాళ్లదెబ్బ

జోధపూర్, జనవరి 31—

జోధపూర్‌లో గత రాత్రి హోం మంత్రి శ్రీ చావన్ ప్రసంగించవలసిన ఒక బహిరంగసభను ప్రేక్షకులలో ఒక భాగం వేదికపై రాళ్ళు రువ్వడంతో రద్దుచేయవలసివచ్చినట్లు ఇక్కడకు చేరిన అధికార సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

శ్రీ చావన్ ప్రసంగం వినడానికి దాదాపు 50 వేల మంది ప్రజలు హాజరయ్యారు. సభ రాత్రి ఎనిమిది గంటలకు జరుగవలసివున్నది. అయితే శ్రీ చావన్ రెండు గంటలకుపైగా ఆలస్యంగా వచ్చారు.

సమూహం ఓర్పునశించి గోలచేయడం ప్రారంభించారు. హోంమంత్రి ఆలస్యమైనందుకు క్షమార్షణ చెప్పుకొన్నారు. అయినా సమూహం వినలేదు.

రాడి భర్యలకు తాను తల ఒగ్గనని అంటూ ఆయన ప్రసంగాన్ని కొనసాగించడానికి ప్రయత్నించారు. అయితే సమూహం కేకలు వేస్తూ, వేదికపైకి రాళ్ళు, బురద విసరసాగారు.

జోధపూర్ నుంచి లోకసభకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. కె. పాంపికి నుదిటిపై గాయం తగిలింది.

అనేకం విద్యుద్దీపాలు పగులగొట్టారు. తీగెలను తెంచి వేశారు. సమావేశంలో పెద్ద గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

ఈ సందర్భంలో సభను రద్దుచేశారు.

శ్రీ పాంపిని ఆస్పత్రికి తీసుకొనిపోయి ప్రథమచికిత్స చేశారు. ఆయన కొంచెపు స్పృహలేకుండా పడిపోయినట్టు ఒక వార్త ద్వారా తెలుస్తున్నది.

శ్రీ పాంపి ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు. డాక్టర్ లక్ష్మీమల్ సింఘ్వీతో పాటి చేస్తున్నారు. డాక్టర్ సింఘ్వి స్వతంత్ర అభ్యర్థిగా పాటి చేస్తున్నారు.

అఖిలభారతనాయకుడు ప్రసంగించేసభను రద్దుచేయడం జోధపూర్ చరిత్రలో ఇదే మొదటిసారి అని అంటున్నారు.

గత రెండు రోజులలో ఈవిధంగా చావన్ మాట్లాడవలసిన సభను రద్దుచేయడం ఇది రెండవసారి.

గత ఆదివారం జయపూర్ సభలో చావన్ 15 నిమిషాల తర్వాత ఈ విధంగానే అల్లర్ల కారణంగా ప్రసంగం మానవలసివచ్చింది.

కన్నూరు జిల్లాలోని అరికాల్ రేవును పశ్చిమ కోస్తాలో ముఖ్యమైన హార్బర్‌గా అభివృద్ధి పరచడానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించినట్టు కాలికట్ వార్త.

మంగుళూరులో ఎరువుల ఫ్యాక్టరీ

త్వరలో ప్రారంభమవుతుందని శ్రీ నిజలింగప్ప వివరణ

మైసూరు, జనవరి 31— రు 52 కోట్ల వ్యయంతో మంగుళూరువద్ద ఎరువులఫ్యాక్టరీ త్వరలో ప్రారంభింప బడగలదని ఇక్కడ ఇంజినీరుల సంస్థ భవనానికి శంకుస్థాపన చేస్తూ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. షట్టస్వామి అధ్యక్షత వహించారు.

మరొక ఎరువుల ఫ్యాక్టరీ తుంగభద్ర ఆనకట్ట వద్ద నిర్మింప బడగలదని ఆయన అన్నారు.

కలినరీ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణం నాల్గవ ప్రణాళిక కాలంలో కొనసాగగలదని ఆయన చెప్పారు. దీనికి 120 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని. ఇది 1.3 మిలియన్‌ల కిలో వాట్లం వరకు విద్యుత్తును జనింప చేయగలదని శ్రీ నిజలింగప్ప వివరించారు.

కావేరీ నదీ జలాల విషయమై మద్రాసు, మైసూరు రాష్ట్రాల మధ్య ఒప్పందం వల్ల మైసూరుకు లాభం లేదని. ఇది మరింత జటిలంచబడు తుందని ఆయన చెప్పారు.

ఆంధ్ర యూనివర్శిటీ సూపరింటెండెంటు మృతి

విశాఖపట్టణం, జనవరి 31—ఆంధ్ర విశ్వవిద్యాలయం సూపరింటెండెంటు శ్రీ వర్మలంక నరసింహారావు 23 వ తేదీ రాత్రి ఇక్కడ తమ స్వగృహంలో రక్తపుపోటువల్ల హఠాత్తుగా మరణించారు. ఈయనకు భార్య, కుమార్తె, ముగ్గురు కుమారులు వున్నారు.

యూనివర్సిటీ రిజిస్ట్రారు, తదితర ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధి నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. సి. సి. జట్టు

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో ఉత్తమమైనదిగా ఎన్నిక

హైదరాబాద్, జనవరి 31—రిపబ్లిక్ దినోత్సవం పెరేడ్‌లో పాల్గొనడానికై, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా న్యూఢిల్లీ వెళ్ళిన ఎన్. సి. సి. జట్టు అంతర్ రాష్ట్ర పోటీలలో ఉత్తమమయినదిగా నిర్ణయించబడి 1966-67వ సంవత్సరం ఎన్.సి.సి. జెండాను బహుమతిగా పొందింది.

కెప్టెన్ టి. అనంతరావు, ప్లటూన్ ఆఫీసర్ కె. ప్రభాకరరావులు ఆంధ్రప్రదేశ్ జట్టుకు నాయకత్వం వహించారు. బాలికల జట్టుకు సెకండ్ లెఫ్టినెంటు కుమారి క్రమరాంబ నాయకత్వం వహించారు. సెకండ్ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్.సి.సి. సికింద్రాబాద్. అండర్ ఆఫీసర్ ఎ.జి.ఎ. మాపల్లను దేశంలో ఉత్తమ ఎన్. సి. సి. కాడెట్‌గా ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ జట్టు రాష్ట్రపతి రాజధానికి ఫిబ్రవరి రెండవ తేదీన న్యూఢిల్లీ నుంచి వస్తుందని భావించబడుతున్నది.

ఈ జట్టు రాజధానిలో ఏర్పాటు చేసే ఈ కింది విందులలో పాల్గొంటుంది.

ఫిబ్రవరి రెండవ తేదీ నాలుగున్నర గంటలకు గవర్నర్ దంపతులు. రాజభవన్‌లో మూడవ తేదీన ముఖ్యమంత్రి ఆనంద భవన్‌లో రాష్ట్ర ఎన్.సి.సి. డైరెక్టరేట్‌లు ఏర్పాటు చేసే విందులకు ఈ జట్టు హాజరవుతుంది.

రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొనడానికి ఢిల్లీ వచ్చిన సింహళం, నేపాల్, సింగపూర్, బ్రిటన్‌లకు చెందిన సైనికవిద్యార్థులు రక్షణ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌ను కలుసుకున్నారు

లాహోర్ క్రికెట్ పోటీ డ్రా

లాహోర్, జనవరి 31— 25 సంవత్సరాలలోపు వయస్సుగల పాకిస్తాన్, ఎం.సి.సి. ఆటగాండ్రమధ్య ఇక్కడజరిగిన క్రికెట్‌పోటీ డ్రాతో ముగిసింది.

ఎం. సి. సి. జట్టులో కీత్ ఫ్లెచర్, డెనిస్ అమిస్‌ల జంట మూడవ వికెట్టు స్టాండులో 235 నిమిషాలలో 202 పరుగులు సాధించారు.

ఆట ముగిసేసరికి ఎం.సి.సి. జట్టు అయిదు వికెట్ల నష్టానికి 380 పరుగులు చేసింది.

ఎం. సి. సి. జట్టులో గాయపడిన సీల్ అబర్లీ స్థానంలో ఆడడానికి ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ (నర్సెల్) మైకేల్ బస్ మొన్న ఇక్కడకు చేరారు.

స్కోరు వివరాలు: పాకిస్తాన్ అరు వికెట్లకు 421 (డిక్లేర్డ్), ఏడు వికెట్లకు 251. ఎం.సి.సి. 445. అయిదు వికెట్లకు 380.

బరిష్ క్రైస్తవ సంస్థ ప్రధాన నిర్వహణాధికారి రివరెండ్ బ్రదర్ లోబ్‌ఫన్ జనవరి 30వ తేదీన మాట్లాడుతూ బాలబాలికలకు ఉత్తమ శిక్షణ నివ్వడం ఉపాధ్యాయుల సేవా నిరతిపై ఆధారపడి వుంటుందని పేర్కొన్నట్టు క్విలన్ వార్త.

క్రీడాభిరామం

టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో రంగ్నేకర్ విజయం

రాజమండ్రి, జనవరి 31— కాస్మోపాలిటన్ క్లబ్ టేబుల్ టెన్నిస్ ఫైనల్ పోటీలలో రంగ్నేకర్ (సికింద్రాబాద్) డి. హెచ్. ప్రసాదరావు (విశాఖపట్నం) ను ఓడించి సింగిల్స్ టైటిల్ సాధించారు.

నిన్న ఇక్కడ జరిగిన ఈ పోటీలలో రంగ్నేకర్ 21-12, 22-20, 21-13 తేడాతో ప్రసాదరావుపై గెలుపొందారు.

రంగ్నేకర్‌కు ప్రసాదరావు నుంచి గట్టి పోటీ లభించవలదనే చెప్పాలి.

టేబుల్ టెన్నిస్ సింగిల్స్ (ఫైనల్) రంగ్నేకర్ 21-12, 22-23, 21-18 తేడాతో ప్రసాదరావును ఓడించారు.

డబుల్స్ (క్వార్టర్ ఫైనల్) లో రంగ్నేకర్ సీతారామారావులు తాడయ్య, బాలసుబ్రహ్మణ్యం (విజయవాడ) లను 21-13, 21-12 తో ఓడించారు.

సెమీ ఫైనల్స్‌లో డి. హెచ్. ప్రసాదరావు, ఎస్. లక్ష్మణరావులు రంగ్నేకర్, సీతారామరావులను 16-21, 21-7, 21-19, 14-21 21-12 తేడాతో ఓడించారు.

పెద్దాపురం మువ్వన్న క్లబ్‌కు చెందిన ఎం. ఎస్. ప్రకాశ్ టెన్నిస్ పోటీలలో మూడవ రౌండ్‌లోనికి ప్రవేశించారు. ప్రకాశ్ మొదటి సెట్టును 2-6 తో కోల్పోయినా రెండవ సెట్టును 6-3 తో గెలుచుకొన్నారు.

రెండవ రౌండ్‌లో రాబర్ట్ డాట్టమ్ (వైజాగ్) ఒ. హేమసుందరరావు (కాకినాక) ను 6-9, 6-2 తో ఓడించారు. ఎ. హరిశ్చంద్ర (వైజాగ్) ఎన్. కిషన్ సింగ్‌ను 6-0, 6-0 తో ఓడించారు. అబ్రహాం ఏ. రామమూర్తి (కాకినాడ)ని 6-3, 6-2 తో ఓడించారు, ఎన్. సత్యనారాయణ వి. రమణరావును 6-1, 6-1 తో ఓడించారు.

కృష్ణన్, ముఖర్జీలతో ఎగ్జిబిషన్ పోటీలు

రాజమండ్రి, జనవరి 31 — ఇండియా డేవిస్ కప్ ఆటగాండ్రు ఆర్. కృష్ణన్, జయదీప్ ముఖర్జీ, ప్రేమజిత్‌లాల్ ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు చెందిన ఎల్ షెఫీ మంగళ, బుధవారాలలో ఇక్కడ కాస్మోపాలిటన్ క్లబ్‌కోర్టులో ఎగ్జిబిషన్ పోటీలో పాల్గొంటారు

ప్రతిరోజు సాయంత్రం రెండు గంటల నుంచి రెండు సింగిల్స్ పోటీలు, ఒక డబుల్స్ పోటీ వుంటుంది,

నేషనల్ ఫుట్‌బాల్ పోటీలు:

గోలు లేకుండా మద్రాసు-రైల్వేస్ జట్లు సెమీఫైనల్ డ్రా

హైదరాబాద్, జనవరి 31—మద్రాసు, రైల్వేస్ జట్ల మధ్య నిన్న ఇక్కడ జరిగిన నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ సెమీఫైనల్స్ పోటీ డ్రా అయింది.

రెండు జట్లలో ఒక్కరు గోలుచేయలేదు.

రెండు జట్లు అటస్థలంలో కొత్తపద్ధతులను అవలంబించాయి.

డీప్ డిఫెన్సులో నలుగురు ఆటగాళ్లు, మిడ్ ఫీల్డ్‌లో ముగ్గురు, ముగ్గురు ఫార్వర్డ్సును వుంచి ఆటస్థలంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

70 నిమిషాల ఆటలో ఒకేఒక్క సారి బంతి గోల్‌కు తన్నడం జరిగింది. రెండవ టైమ్‌లో రైల్వే జట్టులోని ఫార్వర్డు జానకి లోపల 20 గజాలు దాటుపల నుంచి బంతిని [illegible], అది బార్‌కుపైగా కొన్ని అంగుళాల తేడాలో పోయింది.

ఇదేగాక మొదటిసగంలో మరిరెండు అవకాశాలకుకూడారైల్వేస్‌వారు ప్రయత్నించారు.

మొత్తంమీద ఏ జట్టు ఒక్కగోల్ కూడా చేయలేకపోయింది.

Printed and Published by K. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.

ఇండియన్ క్రికెట్టుపై జోన్స్ ప్రశంస

వెస్ట్ ఇండీస్‌జట్టు మేనేజర్ వివరణ

బొంబాయి, జనవరి 31— వెస్టు ఇండీస్ క్రికెట్ జట్టు మేనేజరు ప్రైయర్ జోన్స్ ఇండియా క్రికెట్టును ప్రశంసించారు. శ్రీ జోన్స్ తమ జట్టుతో పాటు ఇక్కడ నుంచి నేటి తెల్లవారు ఝామున బయలుదేరి వెడుతూ తమ జట్టు రబ్బర్ సాధించినప్పటికి పోటీ తీవ్రంగానే వున్నట్టు అంగీకరించారు.

జట్టు కెప్టెన్ సోబర్స్, డిప్యూటీ కెప్టెన్ హంట్ జట్టు వెంట నేడువెళ్ళలేదు.

ఇండియన్ స్పిన్నర్స్‌ను అభినందిస్తూ, జోన్స్ ఇండియా ఆటగాండ్రలో స్పేస్‌మెన్ లేనందుకు విచారం వెలిబుచ్చారు.

ఇండియాలోగల యువకులను గురించి మాట్లాడుతూ, అశోక్ మంకాడ్, సంగ్రామ్ గయిక్వాడ్‌లు మంచి క్రికెట్లుగా పేరొందగలరని జోన్స్ అన్నారు.

ఇంగ్లాండ్ పర్యటనకై ఎన్నిక కాబడిన ఇండియా జట్టును గురించి ప్రశ్నించగా బౌలింగ్ విషయంలో వివిధ కోణాల నుంచి సమర్థులు అంతగా లేకపోయినా, మొత్తం మీద మంచి జట్టేనని ఆయన అన్నారు.

ఇంగ్లీష్ వికెట్టును ఇండియా బౌలర్లు వినియోగించుకొనడంపై ఫలితం ఎక్కువ ఆధారపడివున్నదని ఆయన అన్నారు. బంతి మెరుగును ఉపయోగించుకునే వారికి అక్కడ ప్రయోజనం వుంటుందని అన్నారు.

దూరానికి మినహాయించడంపట్ల ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు. ఇండియాజట్టు ఫీల్డింగు కొంత మెరుగయినప్పటికి, ఇంకా శిక్షణ అవసరమని, బేడి బౌలింగ్‌ను ప్రశంసించి ఆయన ఫీల్డింగు మెరుగుకావాలని జోన్స్ తెలియజేశారు.

ఇన్నింగ్స్ ప్రారంభించడానికి హంట్‌కు సరియైన జోడులేకపోవడమనే ఇబ్బంది వెస్టు ఇండీస్‌కు కూడా కలదని ఆయన అన్నారు.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ సాధించిన ప్రగతి

సంతృప్తికరమని చెక్ రాయబారి వివరణ

["ఆంధ్రజ్యోతి" ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 31— రాజచంద్రపురంలోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం సాధించిన అభివృద్ధి తదుపరి సంతృప్తిని కలిగించినదని భారతదేశంలోని చెకోస్లొవాకియా రాయబారి శ్రీ జరొస్లోవ్ కోహౌట్ నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర రాజధానికి శ్రీ కోహౌట్ రాబడం ఇదే ప్రథమం.

"లేక్ వ్యూ" అతిథి గృహంలో ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కాకపోయినప్పటికి పవర్ ప్రాజెక్టులకు కావలసిన టర్బైన్‌లను ఉత్పత్తి చేస్తున్నదని చెప్పారు.

రు. 100 కోట్ల మేరకు తనదేశ ప్రభుత్వం ఇండియాకు ఋణాలు ఇచ్చినదని ఈమొత్తంలో రు.40 కోట్లు ఇంతవరకు విని యోగింపబడకుండా వున్నదని శ్రీ కోహౌట్ తెలియజేశారు.

ట్రాక్టర్ ఉత్పత్తి సంస్థను, కొన్ని రసాయనాల పరిశ్రమలను, కొన్ని మెటల్ రోలింగ్ మిల్లులను నెలకొల్పాలని చెకోస్లొవాకియా మొచిస్తున్నదని, భారత ప్రభుత్వం సదుపాయించే వివరమైన నివేదిక కోసం తనదేశ ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని ఆయన చెప్పారు.

ఇండియాలో ప్రయోజనం పొందగలిగిన పరిశ్రమలు కొన్నింటిలో కూడా సహకరించడానికి చెకోస్లొవాకియా తన సంసిద్ధతను తెలియజేసిందని ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు ఇండియా చెల్లించవలసిన బాకీ

వాషింగ్టన్, జనవరి 31— అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు ఈ నెలాఖరు ప్రారంభం నాటికి సభ్య దేశాలు 5,0000 లక్షల డాలర్లు బాకీ వున్నట్టు నిన్న ప్రకటన జరిగింది.

ఇండియా ఈ సంస్థకు 42,51,000,00 డాలర్లు బాకీ వున్నది. ఇండియా కూడా ఈ సంస్థలో జనవరి ఒకటవ తేదీ నాటికి [illegible] పాస్తులు వలుపు 2,225,70,00,000 ఫ్రాంక్లు.

అన్ని దేశాల కంటే బ్రిటన్ హెచ్చుగానే బాకీపుంది. ఈ మొత్తం 2410600000 డాలర్లు.

ఆర్థిక రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికిగాను 1945 లో ఈ నిధి ఏర్పాటైనది.

శ్రీ త్యాగరాజ 120 వ వార్షిక ఆరాధనోత్సవాలు జనవరి 30 వ తేదీన తిరువయ్యూర్‌లో ప్రారంభమైనాయి.

ధరలు

విజయవాడ, జనవరి 31—

ధాన్యం

అక్కుళ్ళు	31-13
నెంబర్లు	37-13

బియ్యం

అక్కుళ్ళు	64-92
నెంబర్లు	77-92
కందులు	90-00
మినుములు	150-00
పెసలు	125-00
శనగలు	170-00
వేరుశనకాయ	150-00
వేరుశనగపప్పు	215-00
వేరుశనగనూనె	440-60

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	410-00
పాతవి	490-00
పాలకొల్లులో కొత్తవి	370-00
పాతవి	390-00
అమలాపురంలో కొత్తవి	350-00
పాతవి	390-00

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్	352-00
.. 10 గ్రాములు	3-65

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జనవరి 31—

వేరుశనగ నూనె	462-00
వేరుశనగ పిండి	51-00
వేరుశనగ పప్పు	180-00
ఆముదం నూనె	380-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జనవరి 31—

శ్రీ కె. జయప్రకాష్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్ : నెం. 43939).

[ధరలు 100 కె. జి. లకు]

పసుపు	126-00	123-00
కందుళు	95-00	105-00
ఎర్ర కందులు	88-00	90-00
పెసలు	120-00	128-00
మినుములు	139-00	143-00
శనగలు	150-00	152-00
నల్ల ఉలవలు	60-00	61-00
బెల్లం	85-00	90-00
తైదులు	55-00	56-00
మిర్చి	250-00	350-00
చింతపండు	130-00	173-00
ఉల్లిగడ్డలు	33-00	43-00
కుసుమలు	126-00	130-00
నువ్వులు [తెల్లవి]	210-00	255-00
వత్తిగింజలు	75-00	80-00
పెద్ద కందిపప్పు	132-00	135-00
చిన్న కందిపప్పు	116-00	117-00
వేరుశనగపప్పు	117-00	120-00
ధనియాలు	220-00	230-00
ఇలాతికాయ	125-00	130-00
ఇలాతి పలుకులు [పెద్దవి]	250-00	255-00
ఇలాతి పలుకులు [చిన్నవి]	175-00	180-00
ఆముదాలు	135-00	136-00
మినపపప్పు	190-00	—

నేటినుండి వచ్చే ఐదు ఏళ్లలో

అగ్గిపెట్టె ధర 25 పైసలు అవుతుందా?

నేడు దేశములో ఏమి జరుగుతోంది ?

గత 5 ఏళ్లలో ధరలు ఎలా ఎక్కువ అయేయో చూడండి:

- అగ్గిపెట్టెలు 75%
- ఆహార ధాన్యములు 50%
- కిరసనాయిలు 28%
- పంచదార 26%

గత 5 ఏళ్లలో ధరలు సరాసరి 50% కంటె పైగా ఎక్కువ అయేయి.
మీరు యీ ప్రశ్నను వేసుకోండి...వచ్చే 5 ఏళ్లలో ఏమి జరుగుతుంది?

దీనికి మీరు ఏమి చెయ్యాలి? స్వతంత్ర పార్టీకి మీ ఓటు వేయండి

ఈ పరిస్థితులలో స్వతంత్ర పార్టీ ఏమి చేస్తుంది?
స్థిరమైన విలువగల నిజమైన రూపాయిని యిచ్చుటకు యిలా చేస్తుంది.
★ వ్యర్థమైన ఖర్చులను తగ్గిస్తుంది.
★ జాతీయ ఆదాయమును హరింపచేసే ప్రాజెక్టులను తగ్గిస్తుంది.
★ కరెన్సీ నోట్లను అచ్చువేసి డబ్బు విలువను తగ్గించుటను ఆపుతుంది.
★ అధికమైన ఎక్సైజు డ్యూటీలు మరియు యితర పన్నులను తగ్గిస్తుంది.
★ పొలములలో, కార్ఖానాలలో ఉత్పత్తిని అధికము చేస్తుంది.

ఈ ఎన్నికలలో మీరు ఏమి చేస్తున్నారు ?
మీరు ఓటు వేసేముందు జాగ్రత్తగా ఆలోచించండి.
ఈ అవకాశమును జారవిడుచుకోకండి
5 ఏళ్ల తరువాత ఎక్కువ ఆలస్యము అయిపోవచ్చును

స్వతంత్ర పార్టీకి ఓటు వేయండి

mcm/swp-4 tf

శరత్‌చంద్ర ఛటర్జీనుండి

వెలువడిన మహత్తర నవలకు రూపకల్పన



3-2-1967 నుండి

మ్యాట్నీతో ప్రారంభం

నటీనటులు:
* నూతన్ * లలితాపావర్
* రెహమాన్ * మహేష్ కుమార్

వీనస్ పిక్చర్స్ (మద్రాసు) సమర్పించు
ఒలింపిక్ పిక్చర్స్

ఛోటా భాయి

(హిందీ)

దర్శకత్వం : కె. పి. ఆత్మ
మ్యూజిక్ : లక్ష్మీకాంత్‌ప్యారేలాల్

గుంటూరు — నాజ్ లిటిల్ బిగ్ థియేటర్, విశాఖపట్నం — ప్రభాత్ టాకీస్

నవయుగ